ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Grams "BHOOMI"
Phone: Editorial—7212
Office Three Lines—7112

Regd. No. H/SD-6 ఉచితం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక చిరునామా ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	5-40	6-00	8-80
మూడు నెలలకు	16-20	18-00	19-80
అర్ధ సంవత్సరానికి	32-40	36-00	39-60
సంవత్సరానికి	64-80	72-00	79-20

వివరాలకు:- సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి" 36, సరోజినీదేవిరోడ్, సికింద్రాబాద్-3 (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుండి

డిస్ప్లేలు	249 మి. మీ. వరకు మి. మీ.	రు 4.40
కంట్రాక్టు	250 మి. మీ. 15 నెలలకు	3.80
కంపెనీ కాంట్రాక్టు, కోర్టు నోటీసులు		3.60
కంపెనీ అత్యవసర వ్యాపారాలు మి. మీ.		4.40
క్లాసిఫైడ్స్	లైనులో	22.00
కంట్రాక్టు	120 క్లాసిఫైడ్స్ 12 నెలలకు	27.50

(సరకు దాన్ని 20% అదనం)

వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

113035

సంపుటి 14 సంచిక 320 * సికింద్రాబాద్ 27—8—1974 మంగళవారం * 4 పేజీలు : 18 పైసలు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాల్వల నిర్మాణానికి కేంద్ర సహాయం

నిర్బంధ డిపాజిట్లు పథకం చెల్లదంటూ సుప్రీంకోర్టులో రిట్

న్యూఢిల్లీ ఆగస్టు 26 (పి. టి. ఐ)

అదనపు ఆదాయపన్ను నిర్బంధ డిపాజిట్ల పథకం చెల్లదంటూ ఆంధ్ర రేవ తేదీన రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్సు చెల్లదంటూ దాఖలుచేసిన రిట్‌ను సుప్రీంకోర్టు రాజ్యాంగ వ్యవహారాల బెంచి నేడు పరిశీలనకు స్వీకరించినది.

ఆర్డినెన్సు అమలు నిలువు చేయాలనే తీర్పుకు జారీ చేయడానికి ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన బెంచ్ విచారణ జరిపింది.

దరఖాస్తుదారు తరపు న్యాయవాది శ్రీ ఎం. సి. భాగా సే ఉత్తర్వులకై నేడు వాదిస్తూ, సాధ్యమైనంత త్వరలో దరఖాస్తు పరిశీలనకు స్వీకరించగలమని ప్రధాన న్యాయమూర్తి రే శ్రీ రే చెప్పారు లాయర్ కార్మికసంఘాలకు శ్రీ రసిక్‌లాల్ మెహతా దరఖాస్తు దాఖలు చేశారు.

పచ్చేమార్చి 31 నుండి తమిళనాడులో రేసుల నిషేధం

మద్రాస్, ఆగస్టు 26 (పిటిఐ)

తమిళనాడులో గుర్రపు పందేలు ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ మంత్రి శ్రీ నాదిక్ పాషా ఆదివారం గుర్రపు పందేలు నిర్వహించడం నిషేధించడానికి ఉద్దేశించిన బిల్లును నేడు తమిళనాడు విధానసభలో ప్రవేశపెట్టారు.

మొదటిరోజు నవంబర్ 1వ తేదీ నుండి రేసులను నిషేధించాలని ప్రభుత్వం తలపెట్టినది. అయితే పట్టుపట్టి విజ్ఞప్తులను పరిస్కరించుకొని ప్రభుత్వం యీ నిర్ణయము గైకొన్నది.

ప్రధాని ప్రభృతులతో చర్చలు జరిపి తిరిగివచ్చిన ముఖ్యమంత్రి ఆశాభావం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 26

నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద కాల్వల నిర్మాణం పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగా ఐదవ ప్రణాళికా కాలంలో 100 కోట్ల రూపాయల మేరకు కేంద్రసహాయం లభించగలదని ఢిల్లీనుండి నేటి రాత్రి ఇక్కడికి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ఆశాభావం ప్రకటించారు.

ఢిల్లీ నుండి తిరుగు ప్రయాణంలో ఈ పాత్రికేయులతో మాట్లాడుతూ, సాధ్యమైనంత త్వరలో దరఖాస్తు పరిశీలనకు స్వీకరించగలమని ప్రధాన న్యాయమూర్తి శ్రీ రే చెప్పారు లాయర్ కార్మికసంఘాలకు శ్రీ రసిక్‌లాల్ మెహతా దరఖాస్తు దాఖలు చేశారు.

ఢిల్లీ నుండి తిరుగు ప్రయాణంలో ఈ పాత్రికేయులతో మాట్లాడుతూ, సాధ్యమైనంత త్వరలో దరఖాస్తు పరిశీలనకు స్వీకరించగలమని ప్రధాన న్యాయమూర్తి శ్రీ రే చెప్పారు లాయర్ కార్మికసంఘాలకు శ్రీ రసిక్‌లాల్ మెహతా దరఖాస్తు దాఖలు చేశారు.

త్వరలో బీహార్ మంత్రివర్గ విస్తరణ

పాట్నా, ఆగస్టు 26 (పిటిఐ)

బీహార్‌లో 18 మంది కొత్త మంత్రులను నియమించనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ నేడిక్కడ విలేకరులకు తెలిపారు.

వేరే ఉపయోగం విధానంలో పాల్గొనుటకు ఆదేశం నిచ్చుతూ శ్రీ గఫూర్ ప్రతిపక్షానికి ఈ నివేదిక ప్రచురించారు. వివరాలేవీ వెల్లడించలేదు.

యువజన సమ్మేళనానికై 9 స్పెషల్ రైళ్లు నడిపినట్లు ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 26 (పిటిఐ)

ఆగస్టు 30వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన యువజన సమ్మేళనానికి హాజరైన వారి కోసం తొమ్మిది స్పెషల్ రైళ్లను నడిపినట్లు రైల్వేల ఉపమంత్రి శ్రీ కుమ్మారి పవిలుకిసీ నేడు రాజ్యసభలో చెప్పారు.

ఈ రైళ్లలో ప్రయాణికులకు 7422 రిజర్వేషన్లు జారీచేసామని మామూలుగా ప్రజలందరికీ వర్తించే సౌలభ్యతలతోనే యీ రైళ్లను నడిపామని మంత్రి చెప్పారు.

సుప్రీంకోర్టు జడ్జిగా అలక్‌చంద్రగుప్త

న్యూఢిల్లీ ఆగస్టు 26

కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ అలక్‌చంద్ గుప్తను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా రాష్ట్రపతి నియమించారు. శ్రీ అలక్‌చంద్ గుప్త తమ నూతన పదవీ బాధ్యతలను స్వీకరించినప్పటినుండి ఈ నియామకం అమలులోకి వస్తుంది.

ఉపరాష్ట్రపతి ఎన్నికకు నేడే పోలింగ్

న్యూఢిల్లీ ఆగస్టు 26 (పిటిఐ)

ఉపరాష్ట్రపతి పదవికి రేపు జరుగనున్న పోటీలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బి. డి. జత్తీ ఆదివారం నేడు కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఓటు వేసినట్లు వెల్లడించినట్లు.

లోక్‌సభ, రాజ్యసభలలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఓటులేయడానికి అర్హులు ఎన్నికలో ఓటులేయడానికి అర్హులు ఎక్కడికక్కడ ఓటర్లకు తెలియచేస్తారు. కాబట్టి మా ఓటు వేసి ఉంటుంది.

ఉభయసభలలోని మొత్తం 787 స్థానాలలో 4 లోక్‌సభ సీటులు, 8 రాజ్యసభ సీటులు బాకీగా ఉన్నాయి. నిర్ణీత వ్యవధిలో 48వ సవరణ అమలు చేసిన తరువాత మరొకటి ఖాళీపై రేపు జరగనున్నాయి. పార్లమెంటు సభ్యులు రేపు ఉదయం 10 గంటల నుండి పార్లమెంటు భవనంలో ఓటు వేస్తారు. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బి. డి. జత్తీ పోటీలో ఉన్నారు.

చక్కెర పరిశ్రమ జాతీయీకరణపై నిర్ణయానికి మరికొంత వ్యవధి

పార్లమెంటు ఉభయ సభలకు అందచేసిన పత్రంలో ప్రభుత్వం సూచన

న్యూఢిల్లీ ఆగస్టు 26 (పిటిఐ)

చక్కెర పరిశ్రమను జాతీయంచేసే నివేదిక ఏర్పాటు ఇప్పటికే ఆలస్యమైనందున దీనిపై నిర్ణయానికి వచ్చేందుకు కొంత వ్యవధి అవసరమని నేడు పార్లమెంటుకు తెలియచేశారు.

చక్కెర కమిషన్ నివేదికతోనే పాటు పార్టీలు ఉభయసభలకు పరిత్యాగ అందజేసిన వివేదికలో పెట్టుబడిదారులు తగ్గించి లేకపోవడం ఈ పరిశ్రమ జాతీయీకరణకు సంబంధించి పరిశీలనా సంబంధిత సమస్యలు ఉత్పన్నమైనందున ఈ నిర్ణయాన్ని వివరంగా పరిశీలించడానికి మరికొంత వ్యవధి అవసరమని తెలియచేసింది.

చక్కెర పరిశ్రమ జాతీయీకరణ నివేదిక కమిషన్‌కూడా రెండు అభిప్రాయాలను వెలిబుచ్చింది. ఈ కమిషన్ ప్రధాన నిర్ణయాలను సభ్యులు సమర్థించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీలు అన్ని చక్కెర ఫ్యాక్టరీలను జాతీయం చేయాలని సూచించగా మిగతా ఐదుగురు సభ్యులు మిగిలిన ఫ్యాక్టరీలలోకి అన్ని చక్కెర ఫ్యాక్టరీలను జాతీయం చేయాలని సిఫారసు చేశారు.

ఈ కమిషన్‌లోని మొదటి గ్రూపు సభ్యులతో నడిచే 24 చక్కెర ఫ్యాక్టరీల వాటాలను ఇచ్చి వాటిని జాతీయం చేయాలని, తగినంత పరిహారం చెల్లించవలసిన వస్తు పరిమాణం 7 కోట్ల 37 లక్షలని అంచనావేసింది. ఆ యూనిట్ల పనితీరులో పేర్కొనబడిన లోపాలకు సంబంధించి పరిహారాన్ని తెలియచేయవలసి వస్తే వారికి అవ్వవలసిన మొత్తం ఇంకా అధికంగా ఉంటుంది.

వీటిని అమలుచేయడానికి 18 కోట్ల 49 లక్షల రూపాయలవుతుంది. ఈవరకే పభుత్వం ప్రాథమికం చేసుకొని నిర్వహిస్తున్న మొదటి చక్కెర ఫ్యాక్టరీలు ప్రభుత్వరంగంలోని కొన్ని సహకార ఫ్యాక్టరీల ఆధునికీకరణకు 14 కోట్ల 61 లక్షల రూపాయలు కావాలి.

రెండవ గ్రూపు మధ్యేమార్గం లోనూ అన్ని చక్కెర ఫ్యాక్టరీలను జాతీయంచేయాలని ఆ ఫ్యాక్టరీల కనీస విలువల పథకం

డి. పి. దారేను మాస్కోలో రాయబారిగా నియమించే సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

న్యూఢిల్లీ ఆగస్టు 26

కేంద్ర పారిశ్రామికశాఖ మంత్రిగా ఉన్న శ్రీ డి. పి. దారేను మాస్కోలో భారత రాయబారిగా నియమించడం సంభవమని ఈ వర్గాలలో వినవస్తున్నది.

ఢిల్లీలో పరిశ్రమశాఖ మంత్రిగా కన్నా, మాస్కోలో భారత రాయబారిగా శ్రీ దారే ఉపయోగపడగలరని ప్రభుత్వవర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తున్నది. భారత సోవియట్ మైత్రి కుదుర్చడం సాధ్యపడేలా చేయడంలో శ్రీ దారే ప్రముఖపాత్ర వహించారు.

అయితే పరిశ్రమశాఖ మంత్రిగా శ్రీ దారే హయాములోనే రోదసి పాత్రధారిని ఈ వర్గాలు వివరిస్తున్నాయి. ప్రభుత్వం చేపట్ట నిర్వహించడంలో విఫలమవడ.

శంకరపల్లి వద్ద రైల్వే లైన్ బోలులు తొలగించిన ముఠా

హైదరాబాద్ ఆగస్టు 26 (పిటిఐ)

ఒక దుండగుడు రాత్రి రైలు మార్గంలో శంకరపల్లి-వికారాబాద్ మధ్య రైలు పట్టాల వద్ద ఉన్న ఫిష్ ప్లేట్ బోలులు తొలగించి ఇనుప్పట్టీలు ఊడిన సమాచారంపై సికింద్రాబాద్ రైల్వే పోలీసులు, రైల్వే రక్షణదళం అక్కడకు చేరుకొని సమీపంలోని అడవి ప్రాంతంలో మకాం వేసిన్న నలుగురు రాజస్థానీ దుండగుల ముఠాను పట్టుకున్నారు.

వారివద్ద రైల్వే గురుతులగల తొమ్మిది బ్యాటరీలు, రైల్వే లైన్‌నుండి తొలగించిన రెండు బోలులలో రెండు బోలులు లభ్యమైనాయి.

ఈ కేసుపై దర్యాప్తు జరుగుతున్నది.

బుల్లార్ సంఘటనలపై దాసప్ప దర్యాప్తు

బొంబాయి ఆగస్టు 26 (పిటిఐ)

ఆగస్టు 12వ తేదీన బుల్లార్‌లో జరిగిన సంఘటనలపై దర్యాప్తు జరుపబడుతున్నట్లుగా లోకుల శీతం ఇక్కడికి వచ్చిన పార్లమెంటు సభ్యుడు అఖిలభారత యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ తుల్సీదాస్ దాసప్ప, నిన్న సాయంత్రం ఢిల్లీకి తిరిగి వెళ్ళారు. అయన ఇక్కడికి వచ్చిన సంగతిని అతి రహస్యంగా ఉంచారు.

ఆయన ఇక్కడికి రావడాన్ని దర్యాప్తు జరిపడానికి బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ దాసి యువజన కాంగ్రెస్ విభాగం తగిన శ్రద్ధ తీసుకోవాలి. కనీసం ప్రతికూల వాతావరణ నిన్న సాయంత్రం వరకు ఈ వివరం తెలియదు.

బుల్లార్‌లోను, బొంబాయి యువజన కాంగ్రెస్ కార్యక్రమ రంగ ప్రయాణంచేసిన రెండు లోగల జరిగిన సంఘటనలపై శ్రీ దాసప్పకు పత్యక్ష నివేదికను అందించిన వారిలో బొంబాయి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సుకేవ్‌కాలు ఒకరు. వివరాలు తెలియచేశారు.

హోటల్ ధరలు తిరిగి పెంచడం పట్ల నిరసన

సికింద్రాబాద్ ఆగస్టు 26 (పిటిఐ)

నగరంలో హోటళ్ళలో నిన్నటి నుండి తిరిగి ధరలు పెంచడంపట్ల తెలంగాణా ప్రజాపార్టీ ఆందోళన వ్యక్తం చేసింది.

మూడు నెలల క్రితం ధరలు పెంచినప్పుడు తెలంగాణా ప్రజాపార్టీ ఆందోళన చారంభించగా తాజా ఈ వివరంలో దర్యాప్తు ప్రారంభమైనట్లు హైదరాబాదు తెలిపారు. కలెక్టర్ మే 28వ తేదీన ఒక లేఖ ద్వారా తెలియజేసారని తెలిపారు. అదే లేఖ ద్వారా విధానం మాత్రం పాటించబడక్కి ఒకవైపు ఈ విధానం జరుగుతూ ఉండగానే హోటల్ యజమానులు రెండు రోజుల క్రితం తిరిగి ధరలు పెంచారని తెలంగాణా ప్రజాపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎం. సుకేవ్‌కాలు ఒక పత్రికలో వివరించారు.

ఆహార సమస్యపై ప్రభుత్వ విధానం మారనంత 'విప్లవం తప్పదు'

రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు కులకర్ణి హెచ్చరిక

న్యూఢిల్లీ ఆగస్టు 26 (పిటిఐ)

ఆహార సమస్య విషయంలో ప్రభుత్వం కనుక వాస్తవిక దృక్పథం పై అవలంబించిన విధానాన్ని అనుసరించకపోతే దేశంలో పరిస్థితులు మరో రూపు తీసుకుంటాయని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వి. ఆర్. కులకర్ణి హెచ్చరించారు.

రేపిలో తి సడుపం చాలిన ఆహార సమస్యకుసంబంధించిన సావధాన తీర్మానం చర్చలో శ్రీ కులకర్ణి మాట్లాడుతూ ఆహార శాఖ సహాయమంత్రి శ్రీ పి. వి. కేశవ రావుకు నెలకు అనుబంధంగా అన్నారు.

ప్రతిపక్ష సభ్యులు ఆందోళనలో ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసి ఉద్యమించి, ఆహార సమస్యపై ఆందోళన చేపట్టి, ఆ తరువాత ఆ ఉద్యమాన్ని ఆపివేస

పంచాంగం

మంగళవారం—ఆగస్టు 27

స్వస్తిశ్రీ దాతృనామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, భాద్రపద మాస శుక్ల దశమి మధ్యాహ్నం గం. 1.06 నిముల వరకు తదుపరి ఏకాదశి మూల వారము గం. 7.29 నిముల వరకు. తత్పూర్వ పూర్వాషాఢ నక్షత్రం పూర్వాహ్నం గం. 5.42 నిముల నుండి గం. 7.29 నిముల వరకు

దిన మంతయూ సర్వసాధారణముగా తోచును

ఉపయము కీడాంగణ సంబంధ విషయములకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ శుభము

మధ్యాహ్నం నాలుగు సమయముల వ్యాపారపు ఒప్పందములకూ షాపారంగ పనులకూ శుభము

వ్యాపార రంగము, వెండి బంగారముల స్థాకులు వేర్లు ధర హెచ్చును. నూనెలూ నూనె గింజలు ప్రత అనపనాది యధాతథముగా నుండును.

ఆంధ్రభూమి

మంగళవారం, ఆగస్టు 27

అద్భుతాలకు నిలయం

పాశ్చాత్యులు చాలా మంది దృష్టిలో ఇండియా ఒక వింత దేశం.— హేతువాదానికి ఇంగితజ్ఞానానికి అంతుచిక్కని విచిత్రాలూ, అద్భుతాలూ ఇక్కడ జరుగుతూ ఉంటాయి:— భారత దేశాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించడం వృధాఅని చాలా మంది పాశ్చాత్యుల అభిప్రాయం:— వాళ్ళ అభిప్రాయంలో చాలావరకు యదార్థం లేకపోలేదు:— వాళ్ళకేకాదు. ఇక్కడి సామాన్య ప్రజలకూ, సామాన్యులుకాని ప్రజలకూ సైతం ఈ మధ్యదేశంలో జరుగుతున్న చాలా విషయాలు అర్థంకాక నిగూఢంగా మిగిలిపోయాయి:— ముఖ్యంగా భారతదేశంలో వ్యాపారస్తులు వణిక్ ప్రముఖుల పోకడలు ప్రస్తుతం అద్భుతంగా ఉన్నాయి:— వీళ్ళ చేష్టలూ, ప్రక్రియలూ చూసి ఇతరదేశాల వ్యాపారస్తులు నివ్వెరపోతూ ఉండాలి:— ఇంతకొద్ది మంది వర్తక వ్యాపారులు కలసి ఇన్ని కోట్లమంది ప్రజల్ని అనునిత్యం ఇంత ఘోరంగా హింసిస్తూ ఉండడం మానవ చరిత్రలోనే అపూర్వం. ప్రజల్ని చిత్రహింస చేయడంలో మనవర్తక సంఘాల వారు రోజుకొక అద్భుత ప్రక్రియను కనిపెడుతున్నారు:— వీళ్ళ చిత్రహింస పద్ధతులతో పోలిస్తే సుమారు 40యేండ్ల కితంరష్యాలో ఆనాటి నియంత స్టాలిన్ పరిపాలనలో అక్కడి రాజకీయ ఖైదీలను పెట్టిన చిత్రహింస పద్ధతులు చాలా పేలవంగా తోస్తాయి:— స్టాలిన్ యుగంలో అతడి రహస్య పోలీస్‌శాఖ సిబ్బంది ఆనాటి ప్రజల్ని హింసించడానికి ఎన్నో పద్ధతులు అనుసరించారని చరిత్ర చెబుతున్నది:— రాజకీయ ఖైదీలతలకు ఇనపకడియాలు బిగించి నొక్కేవారట:— వాళ్ళనుసగ్గులగా తల క్రిందులుగా కొడదడం వేయించి రకరకాల కీటకాలచేత కరిపించేవారట:— ఎర్రగా కాల్చిన ఇనపకడ్డీలను పురీషనాళంలోకి దూర్చేవారట:— అంతేగదా! నేడు మనవర్తకులు అనుసరిస్తున్న హింసా విధానాలతో పోలిస్తే అవి ఏపాటి చిత్రహింసలు? ఉదాహరణకు మొన్ననే ఒక వార్త వెలువడింది:— ఢిల్లీలోనూ ఇతర మహానగరాలలోనూ పనికట్టుకున్న కూరగాయలకు బాబి వర్తకులు మైలుతుత్తంతో చేసిన ఒక విషహూతమైన రంగుపూసి అకుపచ్చగా మెరిపింపజేస్తున్నారట:— దేశంలో ఆహార పదార్థాల విక్రయాన్ని దగ్గాపు చేస్తున్న అఖిల భారత వినియోగదారుల సంఘం వారు ఈ విషయాన్ని బట్టబయలు పెట్టారు:— పెద్దపెద్ద నగరాలలో దుకాణాలలోని కూరగాయలు ఎండి వాడిపోయి, పురుగులతో నిండినప్పటికీవాటికి విషపు రంగుపూసి అమ్మివేస్తున్నారట:— రకరకాల పద్ధతులు కార్బైడ్ గ్యాస్‌తోఉదరకొడుతున్నారట:— ఈరకమైన కల్తీలవల్ల కూరగాయలు మేడిపండువలె తాజాగా కనిపించినప్పటికి వాటివల్ల అతిసారమూ గ్రహణి మొదలైన రోగుల వ్యాధులు దారుణంగా ఎక్కువ అవుతున్నాయట:— అది సంగతి.— నిర్మొహమాటంగా మనకు మనం చెప్పుకోవాలంటే ఆనాటి రష్యన్ పోలీసుల చిత్రహింసలు ఎప్పుడు దారుణమైనవా లేక మన వర్తకులు అనుసరిస్తున్న చిత్రహింసలు దారుణాతిదారుణమైనవా? మధ్యయుగాలనాటి రాజులూ, చక్రవర్తులూ, పాదుషాలూ తమకు తోచినవారిని మంటలో పడేస్తే. చర్మాలు వొలిపించి, సలసలకాగే నూనెలలో వేయించి సంతోషించేవారు:— నేడు దేశంలో ఆహార పదార్థాలనూ, మందులనూ కూరగాయలనూ కల్తీచేస్తున్నవారు ప్రజల్ని అంతకంటె ఎక్కువ కాల్చుకుతింటున్నారు:— వీళ్ళతో పోలిస్తే ఆనాటి ఫ్యూడల్ పరిపాలకులు చాలా దయామయులు:— మనవర్తకులు మొత్తం జాతికే విషంపెట్టి జనాభా తగించడానికి ఉత్సాహంగా కృషి చేస్తున్నారు:— నిస్సహాయులైన ప్రజలు తమ కర్మ తలచుకొని లోలోన విలపిస్తున్నారు:— ఈ సందర్భంలో పామరులకు ఒక ప్రశ్న రావచ్చును:— ఇన్ని ఘోరాలు జరుగుతుంటే ప్రభుత్వం ఏమి చేస్తున్నది:— దానికి ఒక చేజవాబు "పాపం, ప్రభుత్వం ఏమిచేయగలదు?"

ఈమధ్యరాజ్యసభలో రైల్వేశాఖ డెప్యూటి మంత్రి శ్రీ కురేషిగారు ఇంచుమించుఆమాటే అన్నారు:— "ప్రభుత్వం చేతుల్లో ఏముంది." అనేసారు:— కూరగాయలకు విషం పూస్తున్నవాళ్ళ ఒక బాపతు:— మరొక బాపతు వర్తకుల గురించి రాజ్యసభలో ప్రస్తావించారు:— ఉత్తరాది రాష్ట్రాలలోని రైల్వే స్టేషనలో సరకులతో నిండిన వ్యాగన్లను వర్తకులు డెలివరీ తీసుకోకుండా కాలహరణం చేస్తున్నారట:— జీవనావసర వస్తువులను వ్యాగనలో పెట్టి తాళంవేసి వాటిని రైల్వే స్టేషన్లలో పడేసేనే అధికలాభాలు వస్తాయని ఆ వర్తకులు తెలుసుకొన్నట్టుంది:— ఇదొక కొత్తప్రక్రియ:— ఢిల్లీ స్టేషన్లో 661 వ్యాగన్లు పేరుకు పోయాయట:— వేరే 202 వ్యాగన్లను వర్తకులు డెలివరీ తీసుకున్నా వాటిలో, సరకు మాత్రం దుకాణాలకు తీసుకు వెళ్ళకుండా రైల్వే గోదాములలోనే ఉంచేసారట:— అవన్నీ అత్యంత అవసరమైన వినియోగ వస్తువులు:— ఆహార ధాన్యాలూ, పప్పు దినుసులూ, అగ్గిపెట్టెలూ, బైర్లూ, సబ్బులూ, కాగితం, ఇనుమూ, సిమెంట్ మొదలైనవి అలాపడి ఉన్నాయట:— దీనివల్ల ప్రజలకు సరకు దొరకక్కుండా ఎంతో ఇబ్బంది కలుగుతుందని మంత్రిగారే అంగీకరించారు:— ఇతః ఆయన ఏమిచేసినట్టు? వర్తకులు ఈ విధంగా ప్రజా వ్యతిరేక చర్యలకు తలపడుతున్నారని పత్రికల ద్వారా ప్రజలకు తెలియజేయడం అపసరమని మంత్రిగారన్నారు:—

అద్భుతమైన ఆలోచన:— "ప్రజలారా చూడండి ఎలా జరుగుతుందో! ఆపైన మీకర్మ" అనిచెప్పేసి, ప్రభుత్వం చేతులు దులిపేసుకొన్నది:— ప్రభుత్వం అంతకంటె ఏమిచేస్తుంది. రాజ్యసభలో సభ్యులు మంత్రిగారిని నిలదీసి కొన్నిప్రశ్నలువేసారు:— రైల్వే అధికారులు ఆసరకులను జప్తుచేసి వ్యాగన్లలో సరకునుంచి వాటిని పబ్లిక్ పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఎందుకు అందజేయడం లేదు? దేశరక్షణ నిబంధనల క్రింద ఆ వర్తకులను ఎందుకు అరెస్టు చేయకూడదు? అల్కాంబివి విడ్లేదన్నారు మంత్రిగారు:— రూల్సు అడ్డువస్తాయట:— వర్తకులు సరకు డెలివరీ తీసుకోనకపోయినా సరే రైల్వే వారు కొంతకాలంపాటు అలా నిరీక్షించాలట:— అంతేగాక ప్రస్తుతం అమల్లోఉన్న రూల్సు ప్రకారం అత్యవసర వస్తువుల చట్టం క్రింద అధికారాలు రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోకి వస్తాయట:— అవసరమైన చర్యలు తీసుకోవలసిందని అయా రాష్ట్ర ప్రభుత్వాలకు రైల్వేలు సూచించాయట:— వీలైనంత త్వరలో వర్తకులు ఆ సరకులను డెలివరీ తీసుకోవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలు వాళ్ళను కోరాలి:— అపైన వర్తకులదయ:— ఈ విషయంలో కేంద్రంగాని, రైల్వే అధికారులుగాని చేయగలిగిందేదీలేదు:— రాష్ట్ర ప్రభుత్వాలకు సాధారణంగా ఇలాంటి స్వల్ప విషయాలు ఆలోచించడానికి వ్యవధి ఉండదు:— సామాన్య ప్రజల బాధలు పట్టించుకొనివాళ్ళకుఏదైనాసాయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు తీరిక ఎక్కడిది. వాటికి బోలెడు వ్యాపకాలు:— అనునిత్యం ముఠాతగాయిదాలతో, పదవీ వ్యామోహంతో మంత్రి వర్గాల సంకోచ, వ్యాకోచాలతో సతమతమవుతూ ఉంటాయి.

అంచేత ప్రజలకు ఏవిధమైన తరుణోపాయమూలేదు:— కూరగాయల వర్తకులనుండి కుబేర పారిశ్రామిక యజమానులవరకు వ్యాపారులుకూరగాయలకువిషపు రంగులు వేస్తారు, జీవనావసర వస్తువులు దాచేస్తారు, మందుల్నీ ఆహార పదార్థాల్నీ కల్తీచేసి ప్రజల ప్రాణాలు తీస్తారు, కృత్రిమమైన కొరతలు సృష్టించి ప్రాణావసర వస్తువుల ధరలు ఆకాశందాకా పెంచేస్తారు ఒక్కమాటలో చెప్పాలంటేవాళ్ళందరూ నిరాఘాటంగా ఒకహత్యకుపూనుకొన్నారు:— సంఘశత్రువులబారి నుండి ప్రజల్ని రక్షించే అధికారం ప్రభుత్వాలకు ఉందని, ప్రజలు భావిస్తున్నారుగానిలేదని తేలిపోయింది:— అంటే, నిజంగా అధికారం లేదనికాదు: అంతరంగిక భద్రతా చట్టం ఏమైంది దేశరక్షణ చట్టం దళాబ్దాలనుండి అమలులోఉంది:— ఐనా, వాటిని ప్రభుత్వం కేవలం సమ్మెచేసిన రైల్వే సిబ్బందినీ, ఆసుపత్రి నర్సులనూ, సన్నకారు ఎన్.జి.ఓలనూ అరెస్టు చేయడానికి మాత్రమే వినియోగిస్తుంది:— స్వాతంత్ర్యంవచ్చిన 28సంవత్సరాల తర్వాత కూడా ప్రజలకు విషాన్నం తినిపిస్తున్న వర్తకులను, సంఘశత్రువులనుశిక్షించడానికి ప్రభుత్వానికి అధికారం కొరవడిందట:— కోట్లాది మూగజీవులు ఇలాగే నలిగి నశిస్తుందాలి:— వింతలకూ విచిత్రాలకూ, ఇంగితజ్ఞానానికీ అంతపక్కాని అద్భుతాలకు భారతదేశంనిలయమని పాశ్చాత్యులు ముద్రవేస్తే ఆశ్చర్యం ఎముంది?

ఆలేరు సమితిలో మెట్టపైర్లకు నష్టం

ఆలేరు ఆగస్టు 26

ఆలేరు పంచాయతి సమితి సర్వసభ్య సమావేశం సమితిఅధ్యక్షుడు శ్రీ యాదూరి రెడ్డి అధ్యక్షతన జరిగింది.

కాంగ్రెస్ పరిషత్ శ్రీ సి. రాజిరెడ్డి పంచాయతి సమితిసభ్యుడుగా ప్రమాణ స్వీకారం చేసారు.

అనావృష్టివల్ల మెట్టపైర్లకు ఏర్పడిన ముప్పు గురించి సభ్యులు ఆందోళన వ్యక్తం చేసారు

మల్లాపూర్ సర్పంచ్ శ్రీ సి నరసింహారెడ్డి ఈ తీర్మానాన్ని ప్రతిపాదించగా కొలనుపాక సర్పంచ్ శ్రీ కె. వీరారెడ్డి బలపర్చారు.

రైల్వేచార్జీల హెచ్చింపుపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో నిశితవిమర్శ

న్యూఢిల్లీ ఆగస్టు 26 (పి టి ఐ)

రైల్వే మంత్రిత్వశాఖ అనుసరిస్తున్న కార్మిక విధానాన్ని 140 కోట్ల రూపాయల మేర చార్జీల హెచ్చింపుతో పతిపాదించిన రైల్వే అనుబంధ బడ్జెట్‌ను నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నిశితంగా విమర్శించారు

రైల్వేల నిర్వహణలో ఖరీదైన అసమర్థపద్ధతులకు కొన్నిచోట్ల లేదనే వర్గాలు ఫిర్యాదు చేశారు అవినీతి, అసమర్థత విపరీతంగా పెరిగి పోతున్నాయనీ, అనుబంధ బడ్జెట్ ద్వారా సేకరించదలచిన 140కోట్ల రూపాయల అదనపు ఆదాయాన్ని సమంజసమని వ్యయ కర్తల ద్వారా పొదుపు చేసి ఉండవచ్చునని సభ్యులు అన్నారు

రైల్వేలోర్లు వల్ల ప్రయోజనమేమీ లేకపోగా దానిని రద్దు చెయ్యాలని సభ్యులు కోరారు

రైల్వే అనుబంధ బడ్జెట్‌పై పార్లమెంటరీ పార్టీలో చర్చ నేడు పూర్తి కాలేదు.

రెండవ తరగతి చార్జీల హెచ్చింపు, ఆహారధాన్యాలు, చక్కెర, కిరోసిన్ పుస్తకాలు, కాగితాలవంటి నిత్యావసరవస్తువులను కూడా మినహాయించకుండా రవాణాచార్జీల హెచ్చింపుపట సభ్యులు ఆగ్రహం వెలిబుచ్చారు దీనివల్ల ధరలు పెరుగుతాయనీ పేద ప్రజలు మరింతగా యిబ్బందులను ఎదుర్కొనవలసివస్తుందనీ వారన్నారు

రైల్వేలు అనుసరిస్తున్న కార్మిక విధానాన్ని సభ్యులు విమర్శిస్తూ గరంపు పొందిన రెండు కార్మిక సంఘాలతోనూ సంప్రదింపులు జరిపే సంప్రదాయాన్ని రద్దుచేయడంలో రైల్వేశాఖలో ఆందోళన ప్రారంభమైందని అన్నారు శ్రీ శంకర్ దయాళ్‌సింగ్ పశ్చాతులు పసంగిస్తూ ఇటీవల సమ్మెలో పాల్గొన్న రైల్వే సిబ్బందితో హింసాత్మక చర్యలు విధ్వంసక చర్యలకు పాల్పడినట్లు ఆరోపణలున్న వారిని మినహా మిగతా అందరిని పనిలోనికి తీసుకోవాలని కోరారు

ఎ.ఐ.సి.సి రూపొందించిన 10అంశాల ఆర్థిక తీర్మానంపై చర్చ జరుగుతున్న సందర్భంలో పూర్వపు సోషలిస్టుపార్టీ సభ్యులకూ వ్యవసాయదారుల పార్టీ సభ్యులకూ మధ్య ఘర్షణ జరిగింది. అధ్యక్షస్థానంలో ఉన్న డప్యూటి స్పీకరుడు శ్రీ ఎ. పి శర్మ జాలాసార్లు ఘర్షణను ఆపాలని ప్రయత్నించినా వీలు కుదురలేదు.

ఆహార సమస్యపై విప్లవం

(1వ పేజీ తరువాయి)

నిర్ణయం గెలుచుకోలేదనీ అహార ధాన్యాల వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వం వ్యతిరేకం కాదని శ్రీ షిండే జవాబు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి, తగినతరుణంలో ఈ సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తుందని కూడా ఆయన చెప్పారు

అమితే ధాన్య సేకరణకు సంబంధించి అన్నిరాష్ట్రాలకు ఒకే పద్ధతిని వర్తింపచెయ్యడం అవరణ యోగ్యంకాదని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్లు శ్రీ షిండే పసంగాన్ని బట్టి అన్యాపదేశంగా వ్యక్తమైనది

ధరలపై కొన్ని ఆంక్షలతో ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ఉత్తర్వువల్ల అహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరగడం ప్రారంభమైనదని శ్రీ కుంకర్ణి విమర్శించారు శ్రీ షిండే సమాధానం చెబుతూ వినియోగదారు ప్రయోజనాలు కాపాడే ఉద్దేశంతో ప్రభుత్వం కొన్ని ఆంక్షలు విధించినదనీ, అయితే అహార ధాన్యాల రవాణాపై రాష్ట్ర ప్రభుత్వాలు ఏకీభవించగా ఆంక్షలు విధించడానికి వీలులేదనిఅన్నారు

ఈ విషయంపై పంజాబ్, హర్యానా రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్రం సంప్రతిస్తున్నదనీ అందు రాష్ట్రంనుండి అహార ధాన్యాల రవాణా అగిపోయినదనే అభిప్రాయాన్ని స్పష్టంచేశారని మంత్రి చెప్పారు

దేశంలో అహార ధాన్యాల ధరలు పెరగడంవల్ల ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తున్నదని మంత్రి తమ పకటనలో చెప్పారు.

ఢిల్లీలో అహార ధాన్యాల అవసరాలలో గణనీయమైన భాగాన్ని దొకదుకాణాల ద్వారా పంపిణీ చెయ్యబడుతున్నది ప్రభుత్వ విధానంగా ఉంచని. కేంద్రనిల్వల నుండి దొక డిపోలకు తగినంత మొత్తంలోఅహార ధాన్యాలను విడుదల చేస్తారని అయన తెప్పారు ఈ పిటాటలో సగటున నెలకు 40 వేలటన్నుల ధాన్యాన్ని దొకదుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్నారు. ముతకి ధాన్యాలు, బియ్యం మార్కెట్‌లో స్వేచ్ఛగా అమ్మబడుతున్నవనీ, సరిపడిన గోధుమ నిధానం కింద కొంత మొత్తంలో గోధుమలు కూడా ఢిల్లీకి వచ్చినవని మంత్రి చెప్పారు

ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికై పజలకు పంపిణీకోసం కేంద్ర నిల్వలనుండి అహార ధాన్యాలను విడుదల చెయ్యడంతో పాటు నిబంధనలను గట్టిగా అమలు పరచడంద్వారా ధరలను పెరగ కుండా చూడడానికి ప్రభుత్వం పెక్కుచర్యలు తీసుకుంటున్నదని, దర్శిపాలకి మండలి అధికారులతో సంప్రదించి పరిస్థితిని ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నదని శ్రీ షిండే చెప్పారు.

దావానెగ్గిన దేవుడు

నెల్లూరు ఆగస్టు 26 (పి టి ఐ)

దేవస్థానం భూములతగాదాలలోదావా గెలిచిన అనంతరం లక్ష్మీనారాయణ పెరుమాళ్ "స్వయంగా వెళ్ళి" తమ అనుభవాన్ని స్వాధీనం చేసుకున్నారు

దేవాలయం భూములను రెండు మూడు దశాబ్దాల కాలంగా కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నారు అతడు వాటి జరిగిన దావాలో మద్దాస్ హైకోర్టు దేవాలయానికి అనుకూలంగా తీర్పునిచ్చినప్పుడు ఈ భూములు తమవి అనుకొనడానికి స్వామివారిని నిన్న ఊరేగింపుగా తీసుకువెళ్ళారు. దేవాలయం ధర్మకర్తలు ఎగ్జిక్యూటివ్ అధికారులు, దేవాదాయశాఖ అధికారులు విచ్చేసారు. స్వామివారి వెంట వెళ్ళారు ఈ దేవాలయ భూములను స్వాధీనంచేసుకొనే అంతకుముందే తయారు చేసి ఉంచినప్పటాలను దేవుని పాదాల వద్ద ఉంచారు

ప్రఖ్యాత కవి నాదెళ్ల మేధాదక్షిణామూర్తి మృతి

మచిలీపట్టణం, ఆగస్టు 26 (పి టి ఐ)

ప్రఖ్యాతతెలుగుసంస్కృతకవి శ్రీనాదెళ్ల మేధాదక్షిణామూర్తి ఈ నెల 21న ఇక్కడ తమ గృహంలో మరణించారు.

ఆయన వయస్సు 80 సంవత్సరాలు "గుడుదల సాంస్కృతియం" "వేమన యోగియం" ఇత్యాది పలుగ్రంథాలు ఆయన రచించారు.

ప్రజల మనిషి మక్దూమ్

వర్ధంతిసభలో వక్తలజోహార్లు

ఆంధ్రభూమి పతినిధి

హైదరాబాద్, ఆగస్టు 26

కార్మిక, రాజకీయ సాహిత్యరంగాలలో మక్దూమ్ మొహియుద్దీన్ చేసిన సేవను ఆయన వర్ధంతి సందర్భంగా స్మరించుకుని సభలో వక్తలు ఉద్ఘాటించారు ఆ సభలో ఒకరుగా పాల్గొని పసంగించిన మంత్రులలో నాలుగేళ్ళ వ్యవహారాలను ఎత్తిచూపి జీవితం నుండి నేర్చుకోవాలని యువకులకు ఉద్బోధించారు

వర్ధంతి సభకు అధ్యక్షత వహించిన శ్రీమతి జీవిత సాధారణ అధ్యక్షత వహించారు

మాజీ మంత్రి వీర్ అహ్మదలీఖాన్ ఈ సభలో పసంగిస్తూ పనుత నాయకులకు పజాసమస్యలపట్ల విపరీతమైన అనాసక్తి కలదనీ పజల మనోభావాలను అవసరాలను గుర్తించడం మక్దూమ్ నుండి ఈ నాయకులు నేర్చుకోవాలని అన్నారు.

దేశంలో దారిద్ర్యం అనుదినం తీవ్రతరమౌతున్నది కాబట్టి యువకులు కదిలి పనిచేయాలని మక్దూమ్ అడుగుజాడలలో నడిచి సమాజాభ్యున్నతికై కృషిచేయాలని అహ్మద్ అలీఖాన్ అన్నారు

దక్కన్ క్రానికల్ చీఫ్ రిపోర్టర్ శ్రీ పతాప్‌కిషోర్ ప్రసంగిస్తూ నేటి రాజకీయ నాయకులు పజా పతినిధులు మక్దూమ్ జీవితం నుండి నేర్చుకోవలసినది ఎంతో ఉందని అన్నారు. మక్దూమ్ మొహియుద్దీన్ ఆసనసభలో నూతనసభ్యులు ప్రశ్నలను సమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాడినీ తన స్వంత పనికోసంగానీ ఇతరులకోసంగానీ అధికారపదవికు మంత్రులపదవికు వెళ్ళలేదని స్వంతానికని ఆస్తి అర్జించలేదనీ ఇది నేటి నాయకులకు ఆదర్శంగా ఉండాలని అన్నారు

మక్దూమ్ సేవాతత్పరుడు ఉస్మానియా హుసేన్ మక్దూమ్ రుమారుడు ను సత్ మొహియుద్దీన్ కూడా పసంగించారు

కన్నడకవి ఆర్ పి ఇదిగి కన్నడంలో మక్దూమ్‌పై రచించిన గేయాన్ని చదివి వినిపించారు విఠల్ జలీల్ కూడా మక్దూమ్‌పై తాను రచించిన గేయాన్ని వినిపించారు

అప్పెలా అధ్యక్షుడు భాషా మొయినొద్దీన్ తొలుతసదస్సుకుస్వాగతమిచ్చారు

6 నెలలు పనిచేస్తే ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం

(ఆంధ్రభూమి పతినిధి

హైదరాబాద్, ఆగస్టు 26

ఉద్యోగుల ప్రావిడెంట్‌ఫండ్ ధర్మకర్తల కేంద్రబోర్డు సమావేశం నేడిక్కడ జరుగింది. కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ సి ఎమ్ నాయక్ సమావేశానికి అధ్యక్షత వహించారు. యజమానుల సహకారంతో పద్దులకు సంబంధించిన వార్షిక లెక్కలు తయారుచేసేపని వికేంద్రీకరణ జరగాలని నిర్ణయించారు

ఇప్పటివరకు ఒక సంవత్సరం ఉద్యోగం చేసినా లేదా సంవత్సరకాలంలో లేదా అంతకన్నా తక్కువ కాలంలో 240 రోజులు పనిచేసిన తాత్కాలిక ఉద్యోగులకు సభ్యులుగా చేరే అర్హత ఉండేది ఇప్పుడు ఈ పథకం సవరించబడింది ఈ సవరణ క్రింద 6 నెలలు ఉద్యోగం చేసిన లేదా 6 నెలల కన్న తక్కువ కాలంలో 120 రోజులు పనిచేసిన వారు సభ్యులుగా చేరేందుకు అర్హత కలిగిఉంటారు దీనివల్ల సభ్యుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది.

చట్టం క్రింద మినహాయించ బడిన సంస్థల పని గురించి పబ్లిక్‌రంగ సంస్థల పనితీరుపై పాంతీయ సంఘాలు సమీక్ష జరపాలని తోడు నిర్ణయించింది

ఎన్. ఎ. నికమ్ కాలధర్మం

బెంగుళూరు, ఆగస్టు 26 (పి.టి.ఐ.)

మైసూరు యూనివర్సిటి మాజీ వైస్ చాన్సలర్, భారతీయ తత్వశాస్త్రవేత్తల మహాసభ అధ్యక్షులు ఆచార్య ఎన్. ఎ నికమ్ గుండెపోటుతో నిన్న మధ్యాహ్నం మరణించారు. ఆయన వయస్సు 72 సంవత్సరాలు.

సాగర్ కాల్వలకు కేంద్రం సహాయం

(1వ పేజీ తరువాయి)

దానికి ఐదేండ్ల కాలంలో 10కోట్ల రూపాయలు అవసరమని ఆయన అన్నారు.

పథాని సానుభూతి వ్యక్తపరిచినట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు

రాష్ట్ర ప్రభుత్వ పతిపాదనలను పరిశీలించిన కేంద్ర కమిటి నివేదిక అనుకూలంగా ఉన్నదని ఆయన అన్నారు కేంద్రంలో ఈ వ్యవహారానికి సంబంధించిన మంత్రిత్వశాఖలను నిప్పుడు సంప్రదించవలసి ఉన్నదని ఆయన అన్నారు

రాష్ట్రంలోని కొన్ని పాంతాలలో వర్షాభావంవల్ల ఏర్పడిన పరిస్థితి నేదుర్కొనడానికి కూడా సహాయానికై ఆయన ప్రధానిని అభ్యర్థించారు

కేంద్ర బడ్జెట్ పరిస్థితుల దృష్ట్యా ఈ సహాయం అందించడం కష్టసాధ్యం కావచ్చునని ఆయన అన్నారు

వచ్చేనెల 2వ వారంలో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్, ప్రణాళిక మంత్రి శ్రీ ధార్‌తో చర్చించే నిమిత్తం శ్రీ వెంగళరావు ఇక్కడికి రానున్నారు

శ్రీ వెంగళరావు ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన పిమ్మట రాష్ట్ర ప్రభుత్వం అడగంగా 21 కోట్ల రూపాయల మేరకు పన్నులు విధించింది

40 కోట్ల రూపాయలమేరకు పన్నులు వసూలు చేసింది మరి 20 కోట్ల వసూలుచేయడానికి సంకల్పించింది

శ్రీ వెంగళరావు కేంద్ర పదాకాలమంత్రి శ్రీ ధార్, ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ కె సి పంతును కూడా కలుసుకొన్నారు-

కొవ్వుదిగుమతి తగ్గించడమే ప్రభుత్వ విధానమని ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 26 (పి. టి. ఐ.)

సబ్బుల తయారికి కొవ్వు దిగుమతిని తగ్గించాలని అమెరికా నుండి దీని దిగుమతులపై ఆధారపడటం తగ్గించాలనేదే ప్రభుత్వ విధానమని రసాయనాల మంత్రి శ్రీ డి కె కారుబా నేడు రాజ్యసభలో చెప్పారు.

1966 వరకు మనదేశంలో కొవ్వు లేకుండానే సబ్బులు ఉత్పత్తి చేస్తూ ఉండేవారని డాక్టర్ చక్రవర్తి ప్రభృతులకు మంత్రి చెప్పారు 1966లో పి ఎల్ 480 ఒప్పందం కింద భారతదేశం అమెరికా నుండి కొవ్వు దిగుమతి చేసుకోవడం పారంభించినది. కొవ్వుదర పెరిగిపోవడంతో అమెరికా నుండి దిగుమతులపై ఆధారపడటం తగ్గించాలని నిర్ణయించారు

సాధ్యమైనంత త్వరలో కొవ్వుపాడకం తగ్గించడం, తద్వారా అమెరికాపై కొవ్వు దిగుమతులకు ఆధారపడకుండా ఉండటం ప్రభుత్వ విధానమని శ్రీ కారుబా చెప్పారు

సబ్బుల ధర పెంచాలని ప్రభుత్వం యోచన

కొవ్వు, నూనెలధరలు పెరగడంవల్లనే దేశంలో పధానంగా సబ్బులధరలు పెంచవలసివస్తుందని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని సహాయ మంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ మరో పశ్నకు సమాధానంగా చెప్పారు

సబ్బుల పరిశ్రమ బడ్జెలసోడా కొరతవల్ల నష్టపోవడంలేదని సభ్యులకు ఆయన హామీ ఇచ్చారు

గుజరాత్‌లోని ఓరాల సోడాఫ్యాక్టరీ 60 శాతం మాత్రమే ఉత్పాదన చేస్తున్నదని, సబ్బుల తయారు చేసే దిన్ తరహా పరిశ్రమలకు ఉదేశపూర్వకంగా బడ్జెలు సోడా సమయంలో కొరత పరిస్థితి సృష్టిస్తున్నదని వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరపగలమని మంత్రి హామీ ఇచ్చారు.

గర్భకోశం కేన్సర్ చికిత్సకుప్రత్యేకఏర్పాట్లు

బ్రిటన్ విరాళంగా ఇచ్చిన యంత్రం నగర ఆస్పత్రిలో త్వరలో స్థాపన

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 26

గర్భాశయ కేన్సర్ చికిత్సకు ఉపయోగించే అత్యాధునిక యంత్ర పరికరాన్ని దేశమంతటలో తొలిసారిగా ఇక్కడ క్యాన్సర్ ఆస్పత్రిలో నెలకొల్పనున్నారు

ఏనిమిది లక్షల రూపాయల విలువచేసే ఈ 'కెథటాన్' యంత్రాన్ని బ్రిటిష్ పభుత్వం విరాళంగా ఇచ్చిందనీ ఈ యంత్రాన్ని నెలకొల్పడానికై కేన్సర్ ఆస్పత్రి భవనంలో కొన్ని మార్పులు అవసరమనీ ఈ పునర్వ్యవస్థీకరణానికి లక్ష రూపాయలు వ్యయమవుతాయనీ ఆరోగ్యశాఖామంత్రి శ్రీ కె రాజమల్లు నేడు తెప్పారు. ఈ సమావేశంలోగా యంత్రాన్ని నెలకొల్పవని పూర్తవుతుందని ఆయన చెప్పారు

మనదేశంలో కేన్సర్ వ్యాధికిగురియవుతున్న మహిళలలో సగటుమందికి గర్భకోశంలోనే ఈ వ్యాధి వస్తున్నదనీ గర్భకోశానికి ఏ మాత్రం హాని కలుగకుండా చికిత్స చేయడానికి ఈ నూతన యంత్రం ఉపకరిస్తుందని ఆరోగ్యశాఖ మంత్రి తెప్పారు

కేన్సర్ చికిత్సకు వరంగల్‌లో ఏర్పాట్లు

(ఆంధ్రభూమి పతినిధి

హైదరాబాద్, ఆగస్టు 26

వరంగల్ గాంధీ ఆసుపత్రిలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో త్వరలో కోబాల్ట్‌యూనిట్ నెలకొల్పనున్నారు.

వాషింగ్టన్‌కు చెందిన బెథెనా సంస్థ ఈ యంత్రాన్ని దానంచేసినట్లు ఆరోగ్య శాఖామంత్రి శ్రీ కె రాజమల్లు తెలిపారు.

వరంగల్ పాంతంలోని కేన్సర్‌రోగులు ఈపథకాన్ని వెనకొల్పినతరువాత అక్కడే చికిత్స పొందవచ్చు

జైళ్ళశాఖలో రెండు డి.ఐ.జి. పదవులు మంజూరు

హైదరాబాద్, ఆగస్టు 26 (పి టి ఐ)

జైళ్ళశాఖలోరెండు డిప్యూటిఇనస్పెక్టర్ జనరల్ (డి ఐ జి) పదవులను ప్రభుత్వం మంజూరు చేసినదని జైళ్ళ ఇనస్పెక్టర్ జనరల్ శ్రీ ఎం. మహేంద్రరెడ్డి తెప్పారు.

జైళ్ళశాఖలో రెండు సీనియర్ పదవులను మంజూరు చేయడం ఇదే పథమం. హైదరాబాద్‌లో ఒక పదాన సంక్షేమాధికారి పదవిని, ఒక పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టర్ పదవిని, విశాఖపట్టణం జిల్లాకు మరో జైలర్ పదవిని ఒక డిప్యూటి జైలర్ పదవిని, ఒక వైద్యఅధికారి పదవినికూడా ప్రభుత్వం మంజూరు చేసినదని ఆయన తెప్పారు

ఈ సీనియర్ పదవులను మంజూరు చేయడం వల్ల ర

జ్యోతిషం, మంత్రశాస్త్రం

ద్వారా రోగములు సరిచేయబడును. మీ భవిష్యత్తు జ్యోతిషం ద్వారా సరిగా చెప్పబడును. ఋణ బాధలు కష్టాలు తొలగిపోవుటకు ప్రేమ వివాహాలకు మిత్రత్వానికి ఉద్యోగ ప్రమోషన్ పిల్లలు పుట్టక పడిన బాధలు పోందండి స్త్రీలకు ప్రత్యేక వసతులు ఈ 8-00 నుండి 12-00సా॥ 4-00 నుండి 8-00 గంటవరకు సంప్రదించండి

ఆర్. శక్తివాలా

బాంబే (పల్లెసేవ్వవది హైదరాబాద్ ఫోన్ 58497)

(Khan & Sons)

జ్యోతిష్యము

మీఆర్థిక, కుటుంబ, విద్యా, వ్యాపార విషయాలకు సంబంధించిన సమస్యలకు పరిష్కారానికి ప్రఖ్యాత జ్యోతిష్య శాస్త్రపండితులు పొఫెసర్ డి ఎమ్ రెడ్డి బి ఎస్ సి, ఎమ్ ఎ.ఎల్ ఎల్ బి, బి జి గారినిసంప్రదించండి. చిరునామా:3-6-476 హిమాయత్‌నగర్ మెయిన్‌రోడ్, హైదరాబాదు-500029, ఫోను 61232

శ్రీ॥దేశ్‌ముఖ్ ఎల్ఎంఎస్‌ను సంప్రదించండి. పూర్వజన్మ పాపం పోందండి: నరముల బలహీనతకు ఎలక్ట్రిక్ మిషనులతో చికిత్స చేయబడును. సమయం: ఉదయం 9-00 నుండి 1-00 వరకు సాయంతం 4-00నుండి 8-30 గంటలవరకు

రూప్ క్లినిక్

దిల్‌షాద్‌టాకీస్ పక్కన, మొదటిఅంతస్తు సుల్తాన్‌బజార్‌రోడ్, హైదరాబాదు—అం. ప్ర

గమనిక: ఆదివారంకూడాతెరచియుండును

ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రీజనల్ కార్యాలయము
హైదరాబాదు-500004

నెం E 25(67)/74-Cont
తేది: 20-8-1974

టెండరు ప్రకటన

1974 సెప్టెంబరు 20వ తేది నుండి లేదా నిర్ణయించబడే తదుపరి తేది నుండి రెండు సంవత్సరాల గడువుకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ రైస్ మిల్‌కు సారంగపూర్ (నిజామాబాదుజిల్లా) వద్ద గల ఆహార ధాన్యాలను రవాణా చేయుటకు లోడింగ్, అన్‌లోడింగ్‌కు కంట్రాక్టర్ల నియమించుటకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తరపున సీనియర్ రీజనల్ మేనేజర్, హైదరాబాదు వారిచే సీలువేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి.

నిర్దిష్ట ఫారంలో టెండర్లను (మార్చబడు) రు 15-66 (పదిహేను రూపాయల అరువది ఆరు పైసలు మాత్రమే) చెల్లించి పొందవచ్చును. టెండరు సీనియర్ రీజనల్ మేనేజరు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాదుకు 10-9-74వ తేదీ మధ్యాహ్నం 3-00 గంటల్లోగా చేరవట్లు పంపాలి. టెండరు అదేరోజున మధ్యాహ్నం 3-30 గంటలకు హైదరాబాదు-4లోగల రీజనల్ కార్యాలయంలో తెరువబడును టెండర్ల వెంట రు 1000/-ల (వెయ్యి రూపాయలు మాత్రమే) ధరావతు పైకాన్ని సీనియర్ రీజనల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాదుకు పేరిట పే ఆర్డర్లు / బేరర్ చెక్కులలో డిమాండ్ డ్రాఫ్‌గా చెల్లించి పంపాలి. ధరావతు పైకం లేకుండా వచ్చిన మరియు నిబంధనల ప్రకారం లేకుండా వచ్చిన టెండరు తిరస్కరింపబడును. గెలుపొందిన టెండరు దాఖలు రు 5,000/- (ఐదు వేల రూపాయలు మాత్రమే) సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించాలి. టెండరును అంగీకరించిన తేదీనుండి ఒక వారంలోగా 50% సెక్యూరిటీ డిపాజిట్‌ను చెల్లించి మిగిలిన సెక్యూరిటీ కాంట్రాక్టుకు సంబంధించి అర్నెట్ చేసిన ప్రతి బిల్లునుండి కోత మినహాయించుకొనేటట్లుగా అనుమతి ఇవ్వబడును.

అభిలాషగల టెండరర్లు రైస్ మిల్లును చూచి లోడింగ్ మరియు అన్‌లోడింగ్ సాయింత్రము తమ అభిలాషను తెలుపుకొనవలెను. టెండరు ఫారాలు అమ్మకానికి 1974 ఆగస్టు 27వ తేదీ నుండి సెప్టెంబరు 9వ తేదీల మధ్య పని చేయు రోజులలో సీనియర్ రీజనల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాదు మరియు డిస్ట్రిక్ట్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, నిజామాబాదు వద్ద అమ్మకానికి లభ్యమగును.

టెండరు ఫారాలకై దరఖాస్తులు 1974 సెప్టెంబరు 9వ తేదీ వచ్చినట్లయితే, పరిశీలింపబడవు. టెండరరు టెండరు ఫారాలను ముందుగా కొనుగోలుచేసి కాంట్రాక్టు పద్ధతులు మరియు నిబంధనలను తెలుసుకొనగోరుచున్నాము

గంగానదిపై రోడ్డు వంతెన నిర్మాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 26

గర్హ్వాల్ ప్రాంతంలో దేవ ప్రయాగ సమీపాన గంగానదిమీద రోడువంతెనఒకటి నిర్మించాలని తలపెట్టారు. ఈ పాజెక్టును ఐదవ పంచవర్ష ప్రణాళికలో చేర్చారు. ఒక విధంగా గంగానదిమీద నిర్మించే మొట్టమొదటి రోడువంతెన ఇదే అవుతుంది. ఇంతవరకు ఉన్న రోడు వంతెనలన్నీ భాగీరథి నదిమీదనో, అలకనందా నదిమీదనో నిర్మించినవే. భాగీరథి, అలకనందా నదుల సంగమసానం దేవ ప్రయాగ. ఈసంగమస్థలం గంగానది భాగీరథీ నది మీద దేవ ప్రయాగ పద్ద రోడువంతెన ఒకటున్నది. ఇదికాక ఈ నదిమీద 'వేలాడే వంతెన' (రెండు చివరలు మాత్రం ఆధారం ఉండి మధ్యలో ఎలాంటి ఆధారం ఉండని వంతెన) ఒకటి నిర్మించారు. అలకనందా నదిమీద కూడా ఇలాంటిదే ఒక వంతెన ఉన్నది. కాని భాగీరథీ నదికి పక్షిమానఉన్న ప్రాంతాలనూ, అలకనందానదికి తూర్పున ఉన్న ప్రాంతాలనూ ఎత్తాయేకగా కలిపే రోడ్డు మాత్రం లేదు. కొత్తగా నిర్మించే రోడువంతెన బాహనాల పాదచారుల రాకపోకలకు ఉపయోగపడుతుంది. ఈ వంతెన నిర్మాణంతో తహ్రీ పౌరి ప్రాంతాల మధ్యదూరం బాగా తగ్గుతుంది.

గర్హ్వాల్ ప్రాంతంలో కమ్యూనికేషన్ సంబంధాలను మరింతగా మెరుగు పరిచేందుకు ఐదవ ప్రణాళికాలంలో మరో రెండు పెద్దవంతెనలు నిర్మించాలని తలపెట్టారు. వీటిలో ఒక వంతెనను శ్రీనగర్‌వద్ద అలకనందా నదిమీదా, మరోవంతెనను లక్ష్మణ్ ఝూలావద్ద గంగానదిమీద నిర్మిస్తారు.

అలకనందా నదిమీద శ్రీనగర్‌వద్ద ఇంతకు మునుపే ఒక వంతెన నిర్మించారు. ఈ వంతెన శ్రీనగర్‌వద్ద కొత్తగా నిర్మించబోయే వంతెనకు ఐదుకిలోమీటర్ల దిగువన ఉన్నది. కొత్తగా నిర్మించే వంతెన శ్రీనగర్‌ను గర్హ్వాల్ విశ్వవిద్యాలయ ప్రాంతంలో కలుపుతుంది.

లక్ష్మణ్ ఝూలావద్దఉన్న ప్రేలా జె వంతెన 1927 నాటది. దీని 2 లక్షల 50 వేల ఖర్చుతో దీనిని నిర్మించారు. ఇలాంటి వంతెనలు వాహనాల రాకపోకలకు పనికిరావు. ఈ ప్రాంతంలో రోజురోజుకూ పెరుగుతున్న పర్యాటకుల తాకిడి ఈ వంతెనలు తట్టుకోలేక పోతున్నాయి.

లక్ష్మణ్ ఝూలావద్ద నిర్మించే రోడు వంతెన సంవత్సరం పొడుగునా రాకపోకలకు అనువుగా వుంటుంది. ఈ వంతెన నిర్మాణం పూర్తిఅయితేగాని ఇంతవరకు బాహ్యప్రపంచంతో సంబంధం లేకుండా ఉన్న ఈ అందాలసీమ ముఖద్వారం తెరచుకొన్నట్లే. సుదూర ప్రాంతాల నుంచి విదేశాలనుంచి సైతం వచ్చే విశేష యాత్రికులతో క్రిక్కిరిసి పోతుంది ఇక ఈ ప్రాంతం.

పాకిస్తాన్‌తో మైత్రికి ఇండియా కృషిపై రక్షణమంత్రి వివరణ

జయపూర్, ఆగస్టు 26

భారతదేశం పాకిస్తాన్‌తో మైత్రీ సంబంధాలు పెంపొందింపచేసుకోవాలని ఉత్సాహపడుతున్నదని రక్షణమంత్రి శ్రీ జగజీవన్ రామ్ నిన్న పునరుద్ఘాటించారు

వర్తమాన దేశాలు తమ సాధన సంపత్తిని కూడదీసుకుని పరస్పర సంక్షేమం కోసం కృషి చేయాలిగాని తమకు లాభం కలహించుకోరాదని ఆయన అన్నారు.

దేశ ఆర్థిక పరిస్థితిని గురించి ప్రస్తావిస్తూ దేశరక్షణ ప్రధాన కర్తవ్యంగా భావించి ప్రజలు ఈ గడ్డు పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొనాలనిఅయనఅన్నారు.

రక్షణశాఖఉద్యోగులకు, సైనికాదికారులకు, సైనికులకు ప్రభుత్వం అన్నిరకాల సదుపాయాలను కలుగచేస్తున్నదని సైనికుల వేతనాలను కూడా పెంచినట్లు అన్నారు శ్రీ జగజీవన్‌రామ్ నిన్న ఉదయం జయపూర్ వచ్చి కొన్ని గంటలు గడిపిన అనంతరం ఢిల్లీకి తిరిగి వెళ్ళారు.

పచ్చేనెల రుతుపవన సంక్షేమ పక్షోత్సవం

న్యూఢిల్లీ, ఆగస్టు 26

దేశంలో వివిధ రాష్ట్రాలలోనూ, కేంద్ర పాలిత ప్రాంతాలలోనూ పచ్చేనెల 16 వ తేదీ నుండి రుతుపవన సంక్షేమ పక్షోత్సవం నిర్వహిస్తారు సామూహిక ప్రచార పథకాల సహాయంతో ప్రజలకు వివిధ విషయాలు తెలియచేయడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ నియంత్రణ శాఖ మంత్రి డా॥ కరణ్‌సింగ్ వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో వారిచే ఈ కార్యక్రమం పరిపూర్ణం అయ్యేలా చూడాలనీ, పూర్ణ సహకారం అందచేయాలనీ, మాతాశిశు సంక్షేమానికి కార్యక్రమాలకు హెచ్చు ప్రాధాన్యం ఇవ్వాలనీ ఇప్పటికంటె ఇంకా ఎక్కువగా కుటుంబ నియంత్రణ సంక్షేమ చర్యలు అమలు పరిచేలా చెయ్యాలనీ కోరారు.

అర్జెంటీనాకు భారత సాంకేతిక సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 26

భారతదేశం సమర్థవంతమైన సాంకేతిక పరిజ్ఞానంలో అర్జెంటీనాలో ఒక కిర్బా గారం పెంట్ రయోక్ డ్ బ్లెస్' (ఒకరకం అద్దకం రంగులు) కర్మాగారం నిర్మించింది అత్యున్నతమైన అంతర్జాతీయ ప్రమాణాలతో సరియగు నాణ్యతగల రంగులు ఇవి

ఈ రంగుల తయారీ కంపెనీకి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని లొంబాయిలోని అమర్ డై కంపెనీ సమకూర్చింది ఇందుకోసం ఈ రెండు కంపెనీల మధ్య 1971లో ఒక ఒప్పందం కుదిరింది.

లాటిన్ అమెరికాకు చెందిన ఒక దేశంలో భారతీయ సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నెలకొల్పబడ్డ మొట్టమొదటి కర్మాగారం ఇదేనని అనుకొంటున్నారు.

ప్లాస్టిక్ సంచులలో సరకుల దొంగరవాణా

అహమదాబాద్, ఆగస్టు 26

విదేశాల నుండి దొంగతనంగా దేశానికి వస్తున్న సరకును కస్టమ్స్ అధికారుల కంటపడకుండా దొంగరవాణా దారులు కొత్త పద్ధతిని కనిపెట్టారు. ఓడలలోని దొంగ సరకును ప్లాస్టిక్ సంచులలో కట్టి వేసి సముద్రంలో పారేసి ఆ తరువాత జాలరుల సహాయంతో రాత్రి సమయాలలో ఒడ్డుకు చేరవేస్తున్నారు

వాపి కస్టమ్స్ కలెక్టర్ శ్రీ రత్నాభాయి దేశాయి గట్టి కృషి చేసి ఈ నెలలో ప్లాస్టిక్ సంచులలో చేరవేసున్న 1లక్షలకు రూపాయల విలువగల దొంగ సరకును పట్టుకున్నారు

నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ లైబ్రేరియన్ల సంఘం

నల్లగొండ, ఆగస్టు 26

నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ గ్రంథ పాలకుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులుగా ఈ కిందివారు ఎన్నికైనారు.

శ్రీయుతులు కె. చందమౌళి (అధ్యక్షుడు) రామలింగారెడ్డి (కార్యదర్శి) జి శంకర్‌జీ (కోశాధికారి) జి జనార్దన్‌రెడ్డి, పి. మధుసూదనరావు, జి. జానకిరాములు, ఎం. మల్లయ్య, ఎన్. నరసింహ, పి రవీంద్రారెడ్డి కార్యనిర్వాహక మండలి సభ్యులు.

హోమియోపతి వైద్య మండలి ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 26

కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీకిన్నూర్ అధ్యక్షతన 24 మంది సభ్యులతో కేంద్ర హోమియోపతి వైద్యమండలిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది

దేశంలో హోమియోవైద్యుల వివరాలను సేకరించి ఒక నేషనల్ రిజిస్టరును, వైద్యులకు ప్రవర్తనా నియమావళిని ఈ మండలి రూపొందిస్తుంది.

గుర్తింపు పొందిన హోమియో వైద్య కళాశాలల నుండి పట్టభద్రులైన వైద్యుల జాబితా, వివిధ రాష్ట్రాలలోగల రిజిస్టరు మెడికల్ ప్రాక్టీషనర్ల జాబితా విడివిడిగా తయారు చేస్తారు.

హోమియోపతి కళాశాలలకు గుర్తింపు నియమాలూ ఈ కౌన్సిల్ పరిశీలిస్తుంది

తెలంగాణా నాలుగవ తరగతి సిబ్బంది సంఘం పర్యటనాలు

పరి, ఆగస్టు 26

తెలంగాణా రాష్ట్ర తరగతి సిబ్బంది సంఘం పర్యటనాలు నిర్వహించనున్నది. ఇటీవల జరిగిన ఈ కార్యవర్గ సమావేశంలో ఎన్నికైనారు.

శ్రీ కృష్ణయ్య అధ్యక్షుడు, శ్రీ టి. రామపతి ఉపాధ్యక్షుడు, శ్రీ నరసింహ కార్యదర్శి, శ్రీ వెంకటయ్య ఉపకార్యదర్శి, శ్రీ వెంకటాచారి కోశాధికారి,

అక్టోబర్ 4న చండి జగన్నాథం షష్టిపూర్తి ఉత్సవం

కాకినాడ, ఆగస్టు 26

ప్రముఖ సర్వోదయనాయకుడు పద్మశ్రీ రచయిత శ్రీ చండి జగన్నాథానికి అరవై సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని అక్టోబర్ 4వ తేదీన అయన షష్టిపూర్తి ఉత్సవం జరుపడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

షష్టిపూర్తి ఉత్సవ సన్మానసభను ఢిల్లీలోని గాంధీభవన్‌లో సమావేశపరచనున్నారు. [illegible]

ఢిల్లీలో 126 మంది కమ్యూనిస్టు కార్యకర్తల నిర్బంధం

న్యూఢిల్లీ, ఆగస్టు 26

అత్యవసర వస్తువులు నిల్వచేసిన గోదాములను దౌర్జన్యంగా తెరవడానికి ప్రయత్నించారనే అరోపణమీద పోలీసులు 126 మంది కమ్యూనిస్టుకార్యకర్తలనునిర్బంధంలోకి తీసుకున్నారు.

అత్యవసర వస్తువులను దాచిపెట్టిన గోదాములపై దాడిచేసి సరుకులను వెలికితీయాలని అఖిలభారత కమ్యూనిస్టు పార్టీ ఇటీవల ఒక నిర్ణయం తీసుకున్నది. ఆ నిర్ణయం మేరకు దేశవ్యాప్తంగా అడుపుతున్న కార్యక్రమంలో ఒకభాగంగా నిన్న ఢిల్లీలో అజ్మీర్ గేట్ తదితర ప్రాంతాలలో గోదాములు తెరవడానికి కమ్యూనిస్టుకార్యకర్తలు ఉద్యుక్తులైనారు. కాని పోలీసులు వారి ప్రయత్నాలను నివలడ చేశారు. నిన్న అరెస్టయిన వారిలో ఢిల్లీప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ప్రేమ్‌సాగర్‌గుప్తా కార్యదర్శి శ్రీ జోషి శ్రీ రామచంద్ర శర్మ కూడా ఉన్నారు సాయంత్రం పోలీసులు అరెస్టయిన వారిని వదలివేశారు

తొంభై ప్రదేశాలపై అధ్యక్షుడు శ్రీ ప్రేమ్‌సాగర్‌గుప్తా కార్యకర్తలనుద్దేశించి పసంగిస్తూ సత్యావసర వస్తువులు అక్రమంగా నిలవ చేసిన బడాబ్యాపారుల గోదాములను కొల్లగొట్ట ప్రజలకు పంచిపెట్టడమనే కార్యక్రమాన్ని ఈ నెలాఖరుదాకా చేయాలని ప్రజావ్యతిరేక పద్ధతుల్ని నిరసనగా సత్యాగ్రహం చేయాలని ఉద్బోధించారు.

24 పరగణాల జిల్లాలో యాత్రికుల బస్సుదోపిడి

కలకత్తా, ఆగస్టు 26

గతరాత్రి కొంతమంది గుర్తు తెలియని యువకులు 24 పరగణాల ప్రాంతంలో కమ్రూజాకీపూర్ రోడుమీద ఒకయాత్రికుల బస్సును కొల్లగొట్ట విలువైన ఆభరణాలు నగదు దోచుకొని పారిపోయారు. సోషలిస్టు కాంగ్రెస్ నాయకుడు శ్రీ పరితోష్ కుమార్ ఘోష్ వారి ప్రయత్నాలను విఫలం చేయడానికి ప్రయత్నించగా అదుండగులు అయనను తుపాకితో కాల్చి రెండువేల రూపాయల రొక్కాన్ని అపహరించుకుని పారిపోయారు శ్రీ ఘోష్ ఆస్పత్రిలో మరణించారు.

తోటపనివారికోసం గృహాల నిర్మాణం

ఉన్నతస్థాయి సమీక్షా సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 26

తోటలలో పనిచేసే కార్మికులకోసం ఉద్దేశించిన వివిధ గృహనిర్మాణ పథకాలు ఎలా అమలు జరుగుతున్నదీ అప్పుడప్పుడు సమీక్ష జరిపే నిమిత్తం ఒక క్రొత్తగా ఏర్పడిన సంఘాన్ని నియమించారు ఈ సంఘానికి భారత ప్రభుత్వ నిర్మాణాలు, గృహనిర్మాణాలశాఖ మంత్రి శ్రీ భోరా వజ్రాన్‌లాల్ అధ్యక్షులుగా ఉంటారు కేంద్ర కార్మికశాఖ మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి పశుసంవర్ధకశాఖ సహాయమంత్రి శ్రీ మోహన్ ధారియా, అస్సాము, కర్ణాటక, కేరళ, తమిళనాడు త్రిపుర, పశ్చిమ బెంగాలు ప్రభుత్వ గృహనిర్మాణశాఖల, కార్మిక శాఖల మంత్రులు ఈ సంఘంలో సభ్యులుగా ఉంటారు.

నారాయణఖేడ్‌లో జూనియర్ కళాశాల

నారాయణఖేడ్, ఆగస్టు 26

మెదక్ జిల్లాలోని నారాయణఖేడ్‌లో త్వరలోనే జూనియర్ కళాశాలను ప్రారంభిస్తారు. ఈ కళాశాల ఏర్పాటుకు కావలసిన నిధులను ప్రజల నుండి విరాళాల రూపేణా వసూలు చేస్తారు

ప్రస్తుతానికి దీన్ని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలులో ఏర్పాటు చేస్తారు.

ముఖ్య మంత్రి శ్రీ జె. వెంగళరావు త్వరలో ఈ కళాశాలకు ప్రారంభోత్సవం చేస్తారని తెలుస్తున్నది

అక్టోబర్‌లో బాపూజీ సేవాశ్రమం రజతోత్సవాలు

హైదరాబాదు, ఆగస్టు 26

వచ్చే అక్టోబర్ మొదటివారంలో దూద్‌బౌలీలోని బాపూజీ సేవాశ్రమం రజతోత్సవాలు జరుగుతాయి

ఈ ఆశ్రమం స్థాపించి 26 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఈ రజతోత్సవాలు జరుపబోతున్నారు.

ఈ ఆశ్రమం విద్యారంగంలో ఎనలేని కృషి చేసున్నది. ఆశ్రమం ఆధ్వర్యాన ఒక బాలికోన్నత పాఠశాల, ఒక గ్రంథాలయం నిర్వహింపబడుతున్నాయి

వైజ్ఞానిక శాస్త్రంలో అత్యుత్తమ సేవకు 10వేలు బహుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 26

జీవశాస్త్ర రంగంలో అత్యుత్తమ సేవ చేసిన వైజ్ఞానిక శాస్త్రవేత్తలకు 10 వేల బహుమతి ఎటాఇస్తుందానికి విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం కొత్తపథకం ఒకటి అమలు జరుపుతుంది సర్ జగదీశ్‌చంద్ర బోస్ పేరట ఈబహుమతి ఇస్తారు. గుజరాత్‌లోని వైదియాద్ పట్టణంలోని హరిఓమ్ ఆశ్రమ ధర్మకర్తల సంఘం ఈ సొమ్ముఇస్తుంది విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం నియమించే నిష్పక్షపాత సంఘం సిఫారుసులకు అనుగుణంగా ఈబహుమతి ఇస్తారు

భారీ విద్యుత్ పరికరాల సంస్థలో కెపాసిటర్ల ఉత్పత్తి ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 26

భారత భారీ విద్యుత్ పరికరాల తయారీ సంస్థ అదిక వోల్టేజ్ కెపాసిట్లర్లు తయారీని చేపట్టింది. ఈ కెపాసిటర్ తయారీలో దిగుమతి కాగితానికి బదులుగా పాలిస్టర్ పొరను ఉపయోగించటం జరుగుతుంది.

ఈ సంస్థ మధ్యప్రదేశ్‌కు కెపాసిటర్లను సరఫరా చేసుంది

ఖరీఫ్ పంటల సేకరణ ధర నిర్ణయానికి వచ్చేనెల ముఖ్యమంత్రులసమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 26 పి.టి.ఐ.

1974-75 సీజనుకై ఖరీఫ్ ధాన్యాల కొనుగోలుకు గాను ధరలు, సేకరణ విధానాన్ని నిర్ణయించడానికి గాను సెప్టెంబర్ 2వ అతారులో రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేసున్నట్లు సేకలోక్‌సభలో వ్యవసాయశాఖ సహాయ మంత్రి ఎ పి జెండే తెలిపారు

మార్కెటింగ్ సీజను ప్రారంభమయ్యేలోగా ముఖ్యమంత్రులతో సంప్రతించి విధానాన్ని నిర్ణయించడం జరుగుతుందనిఆయన తెలిపారు ముఖ్యమంత్రుల సమావేశానికి ఎటి తేదీ నిర్ణయం కాలేదు

ఖరీఫ్ పంటల గిట్టుబాటు ధరలను ప్రభుత్వం ఇంకా ఎంచుకు వెల్లడి చేయలేదని తరుణ్‌గోగోయ్, సర్దార్ సింగ్ పశ్చిమబంగ రైతులకు గిట్టుబాటు ధరలను చెల్లించడమే ప్రభుత్వ విధానమనిగిట్టుబాటు ధరలకన్నా సేకరణ ధరలు సహజంగా అధికంగానే ఉంటాయని ఖరీఫ్ పంటలను సేకరించడం కాస్త ఇక సేకరణ ధరలను పక్కకు తొలవలసి ఉన్నదని షిండే తెలిపారు

ఎన్ ఎం దెసర్టీ వేసిన ప్రశ్నకు షిండే సమాధానమిస్తూ మార్కెట్ ధరలు, కొనుగోలు సరఫరా నిలువల దాచివేత పరిస్థితిని బట్టి మారుతూ ఉంటాయి కాస్త వారికి సేకరణ ధరలకు నిష్పత్తిని నిర్ణయించడం సాధ్యంకాదని తెలిపారు

ప్రభుత్వ ధరల విధానం సవ్యంగా లేని కారణంగా వ్యవసాయ ఉత్పత్తి తగుతున్నదని భావించడం సరికాదని కె. లక్ష్మప్పకు షిండే తెలిపారు ఇటీవలి సంవత్సరాలలో ఉత్పత్తి తగ్గటానికి గల కారణం వర్షాలు సకాలంలో కురవకపోవడం కరువులు కాటకాలని మంత్రి వివరించారు

ఐదు కంపెనీల పెట్టుబడి పెంచడానికి అనుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 26

దేశంలో 5 కంపెనీల పెట్టుబడి మొత్తాన్ని కోటి 80 లక్షల రూపాయలకు పెంచడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి నిచ్చింది.

అహ్మదాబాద్ కాటన్ మేన్యుఫాక్చరింగ్ కంపెనీ, పౌడర్ మెటల్ అండ్ అల్లాయిస్ నేషనల్ రిసెర్చ్‌కార్పొరేషన్ ఇంటర్‌నేషనల్ కన్సల్టెన్సీ, వెకన్ ఇంజనీరింగ్ కార్పొరేషన్ లకు పెట్టుబడి మొత్తాన్ని పెంచడానికి అనుమతి లభించింది

అలక్‌నంద లోయలో బస్సుప్రమాద ఫలితంగా 13మంది మరణం

న్యూఢిల్లీ, ఆగస్టు 26

ఉత్తర ప్రదేశ్‌లోని అలకనందలోయలో ఒక బస్సు ప్రమాదం ఫలితంగా పద్నాలుగురు యాత్రికులు మరణించారు. 28 మంది గాయపడారు

బస్సు 70 మీటర్ల లోతు లోయలో పడిపోయింది. గాయపడిన వారిని ఆస్పత్రిలోచేర్చి చికిత్స చేస్తున్నారు

పర్మిట్ ఇన్‌స్పెక్టర్లను తొలగించరాదని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 26

పర్మిట్ ఇన్‌స్పెక్టర్లను ఉద్యోగాలనుండి తొలగించకూడదని ఆంధ్ర పవర్ ఇంజనీరింగ్ సిబ్బంది సంఘం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు విజ్ఞప్తి చేసింది

ఈ సిబ్బందికి సంఘం హయత్‌నగర్ పంచాయితీ సమితి హాలులో ఇటీవల సమావేశమై పెద్దఎత్తున కోరుతూ ఒక తీర్మానం ఆమోదించింది

పంచాయితీరాజ్ శాఖ చీఫ్ ఇంజనీరు, జారీచేసిన ఉత్తర్వు నుసరించి, పెద్దరాబాద్ నిజామాబాద్ జిల్లా పరిషత్తులలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు లేక సంబంధిత అధికారుల నుండి 15 సంవత్సరాల సర్వీసు ఉన్న పర్మిట్ ఇన్‌స్పెక్టర్లను ఉద్యోగాల నుండి తొలగించవలసిన అవసరం ఉన్నదని సంఘం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చింది

ఈసంవత్సరం మరో 21 ప్రత్యేక తపాలా బిళ్ళలు విడుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 26

అంతర్జాతీయ తపాలాశాఖవారు ఈ సంవత్సరం ముగిసేలోగా మరో 21 తపాలాబిళ్లలు విడుదల చేస్తారు.

వచ్చే సెప్టెంబరు 16వ తేదీన మన దేశంలోని వన్యమృగాల గురించిన తపాలా బిళ్ళలు నాలుగు విడుదల అవుతాయి. 8 సెప్టెంబరు 12వ తేదీన భారతీయ వాఙ్మయ పద్యకవుల గురించి మరో నాలుగు తపాలా బిళ్ళలు విడుదలచేస్తారు. పంచ తపాలా యూనియన్ నూరవ వార్షికోత్సవాల సందర్భంగా అక్టోబరు 9వ తేదీన మూడు తపాలా బిళ్లలు విడుదల అవుతాయి

ఈసంవత్సరం మొత్తంలో ప్రత్యేకతపాలా బిళ్ళలు విడుదల కావలసి ఉన్నది 14 తపాలాబిళ్లలు ఇప్పటికే విడుదల అయ్యాయి

సచివాలయం ముందు విద్యార్థి సమాఖ్య ధర్నా

హైదరాబాదు, ఆగస్టు 26

భారతీయ విద్యార్థి సమాఖ్య కేంద్ర కార్యవర్గం పిలుపుమేరకు సమాఖ్య శాఖలు రేపటి 24 లగాయతు 28వ తేదీ వరకు నిరసన వారం పాటిస్తున్నాయి.

పదవుల్లో ప్రజాస్వామ్యతలేక, విద్యార్థి వ్యతిరేక చర్యలు పెల్లుబడుతున్నదని ఆరోపిస్తూ, ఆ చర్యలు అందరూ నిరసన పదస్థానాలు జరిపాలని కేంద్ర కార్యవర్గం పిలుపు ఇచ్చినది.

ఈ పిలుపును పురస్కరించుకొని సమాఖ్య నగర శాఖ సభ్యులు రేపటి 24న ఇక్కడి సచివాలయం ముందు ధర్నా జరిపారు

సి ఐ టి యు రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ ఎస్ వి లాస్కర్‌రావు సమాఖ్య నగర శాఖ అధ్యక్షుడు శ్రీ ఎస్ జగన్, కార్యదర్శి శ్రీ బి రాజేందర్ ప్రభుత్వ విధానాలను ఖండిస్తూ ఉపన్యసించారు.

6 శాఖల ఏర్పాటుకు లఘు పరిశ్రమల సేవా సంస్థ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 26

ఈ ఆర్థిక సంవత్సరంలో లఘు పరిశ్రమలకు ఇతోధికంగా సదుపాయాలు కలుగజేసే నిమిత్తం లఘు పరిశ్రమల సేవా సంస్థ దేశంలో ఆరు శాఖలను 57 జిల్లా శాఖలను పొందిస్తుంది

లఘు పరిశ్రమలలో తయారు చేయడానికి 58 వస్తువులను ఈ కార్పొరేషన్ కేటాయించి ఉంచింది. ఈ వస్తువుల ఉత్పత్తికి అవసరమయిన సాంకేతిక సంప్రదింపులు నివ్వడానికి 17 రాష్ట్రాలలో పరిశోధనా సంస్థలను కార్పొరేషన్ ఏర్పరుస్తోంది

525 పారిశ్రామిక లైసెన్సులు జారీ

న్యూఢిల్లి, ఆగస్టు 26

ఈ ఏడాది జూన్ వెలాఖరుదాకా కేంద్ర ప్రభుత్వం అచ్చిన 525 పారిశ్రామిక లైసెన్సులలో 180 మహారాష్ట్రకు దక్కాయి. ఉత్తర ప్రదేశ్‌కు 66 పశ్చిమ బెంగాల్‌కు 40 లైసెన్సులు లభించాయి.

ఈ లైసెన్సులలో 80 శాతం వెనుకబడిన పాంతాలలో పరిశ్రమలు స్థాపించడానికి ముందుకొచ్చిన వారికిచ్చారు

వెనుకబడిన జిల్లాలలో పరిశ్రమల స్థాపనకు ఇచ్చిన లైసెన్సులలో ఉత్తర ప్రదేశ్‌కు 29 పశ్చిమబెంగాల్‌కు 20, మహారాష్ట్రకు 16 తమిళనాడుకు 17 లభించాయి

భాగ్యలక్ష్మి

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లాటరీ

ఏజంట్ల నియామకం

ఏజన్సీ రిజిస్ట్రేషనుకు నిర్ణీత ధరఖాస్తుపారాలు ఆంధ్రప్రదేశ్‌లోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, ఆంధ్రా బ్యాంక్, సిండికేట్ బ్యాంక్ బ్రాంచీలలో కూడా లభిస్తాయి

విశిష్టమయిన ప్రింటింగ్ డిజైనింగ్‌కు 17వ జాతీయ బహుమతులు

ముద్రణకర్తలు, ప్రచురణ కర్తలు, అడ్వర్టయిజింగ్ ఏజన్సీలు, ఆర్ట్ స్టూడియోలు ఇతరులు పుస్తకాలు, ఇతర ప్రచురణల ప్రింటింగ్, డిజైనింగ్‌లో విశిష్టతకు 17వ జాత

జయప్రకాశ్ ఫాసిజం నెలకొల్పుతున్నట్టు బీహార్ ముఖ్యమంత్రి ఆరోపణ

రాంచీ ఆగస్టు 26 (పి టి ఐ)

కొందరు కాంగ్రెస్ వాదులకు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పట్ల అభిమానాలు ఉన్నాయని అందువల్ల ఆయనకూ ఆయన నిర్వహిస్తున్న ఉద్యమాలకూ పరోక్షంగా తోడ్పడుతున్నారని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ ఆరోపించారు

బోటా సాగ్రపురంలో యువజన కాంగ్రెస్ సమావేశాన్ని పాల్గొంటున్నారు శ్రీ గఫూర్ పైవిధంగా అన్నారు

శ్రీ జయప్రకాశ్ నిరాశా నిస్పృహల కొందిన వారయినందునే. దేశ విదేశీ అభివృద్ధి నిరోధక శక్తుల సహాయంతో మనదేశంలో ఫాసిజం తీసుకు రావడానికి ప్రయత్నిస్తున్నారనీ ఆయన ఆరోపించారు

బీహార్‌లో పేద విద్యార్థులకు ఇవ్వ ఎంత మాత్రం మేలు జరగకుండా ఇవి సంఘం, రాష్ట్రీయ స్వయం సేవక సంఘం, సోషలిస్ట్ పార్టీ ఆనంద మార్గ్ తదితర పార్టీలు సంఘాలు ఒక కూటమిగా చేరి ప్రయత్నిస్తున్నాయని ఆయన అన్నారు

బీహార్ రాష్ట్రం, ఎన్ని వనరులు ఉన్నప్పటికీ, వెనుకబడి ఉందనీ, కులం మతం మూలంగా నాయకుల మధ్య వివాదాలు ఏర్పడ్డాయనీ, దీని వలనా అధికారయంత్రాంగంపై కూడా పని అభివృద్ధి తుంటువడిందనీ ఆయన వ్యాఖ్యానించారు.

పడుపువృత్తిపాలైన మహిళల పునరావాస చర్యలకై అభ్యర్థన

హైదరాబాద్ ఆగస్టు 26

పరిస్థితుల ప్రభావం వల్ల నూరాంతరంగా పడుపువృత్తితో జీవనం గడుపుతున్న మహిళలకు పునరావాసం కల్పించాలని బీదా బాధా వృత్తిని కొనసాగించుకోవడానికి లైసెన్సులను జారీ చేసి ఇదివరకు శక్తుడ అరిగిన ఒక సమావేశం సూచించింది

కొందరు విద్యార్థులు, యువజనులు రాజకీయ నాయకుల తలపై నాంపల్లిలోని సర్వోదయ హాలులో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు సామాజిక దురాచారాలకు గురయిన మహిళల సంఘం ఒక ప్రకటనలో పేర్కొన్నది

లైసెన్సుల లేని కారణంగా వారు పోలీసుల వేధింపు చర్యలకు గురి కావలసి వస్తున్నదని సంఘం ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చింది

తాగుబోతులకు జూదగాళ్ళకు రక్షణ కల్పిస్తూ వుండటం దురదృష్టవంతులైన మహిళలను పోలీసులు వేధిస్తున్నారనిసమావేశం తీవ్రంగా విమర్శించినది.

జపాన్ అణుశక్తిచోదిత జలాంతర్గామి

ముట్సు, (జపాన్) ఆగస్టు 26 (రాయిటర్)

జపాన్‌కు చెందిన తొలి అణుశక్తిచోదిత జలాంతర్గామి "ముట్సు" పని రేవుపట్టిలో నిర్మాణం పూర్తి చేసుకుంది. ఈ జలాంతర్గామి 16 గంటల ప్రయాణం తరువాత సరిచేసుకు అనుకూలంగా లేకపోవడంవల్ల పని ప్రారంభ విరమించుకోవలసి వచ్చింది

"ముట్సు" నిన్న రేవునుండి బయలు దేరింది

నలభై మంది కార్మికులు తమ పనివారను జలాంతర్గామిపై పనిచేసి అటకెక్కారు

అణుశక్తిచోదిత జలాంతరామవడం రేడియో ధార్మిక పదార్థాలతో సముద్ర జలాలు కలుషితమవుతాయని ఆందోళన ఆందోళన వ్యక్తమైంది.

"ముట్సు" జలాంతర్గామి నడుపుతూ పరీక్షల సమయంలో పయోగాత్మకంగా ప్రయాణాలు చేస్తుంది

శివసేన అధ్వర్యాన బొంబాయిలోకొన్నిచోట్ల 'బ్లాక్ అవుట్'

బొంబాయి, ఆగస్టు 26

అత్యవసర వస్తువుల కొరతకు అధికధరలకు వ్యతిరేకంగా శివసేన నిన్న రాత్రి శివాజీ పార్క్, మరియు దాదర్ పాంతాలలో "బ్లాక్ అవుట్" నిర్వహించింది

"బ్లాక్ అవుట్" పాటించకుండా ఇళ్ళలో లైటు వేసిన ఇళ్ళపై శివసేన కార్యకర్తలు రాళ్ళు విసిరారు దుకాణాలను బలవంతంగా మూసివేయించారు.

రాత్రి 9 గంటల తర్వాత లైటు వెలిగాయనీ, ఎక్కడా ఎటువంటి అల్లరి సంఘటనలూ జరగలేదనీ పోలీసులు తెలియజేశారు.

ఈ గడచిన రాత్రి పోలీసు వెర్రిలేస్యాన్లు ఎత్తి తిరిగాయి.

నగరంలో ఎన్.సి.సి క్లబ్ ఏర్పాటు

ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాదు, ఆగస్టు 26

విద్యాశాఖ కార్యదర్శి శ్రీ దిలీప్ సుత్రామ్ మొన్న ఆదివారం ఎన్.సి.సి క్లబ్ ప్రారంభోత్సవం చేసారు

ఎన్ సి సి సభ్యులలో సాహిత్యవ్యాసంగాన్ని ప్రోత్సహించడం వీరోచిత కార్యక్రమాలు కీడా కార్యక్రమాలు నిర్వహించడం ఈ క్లబ్ లక్ష్యం.

జాతీయ సమస్యలను దృష్టిలో పెట్టుకొని సమగ్రతతో వ్యవహరించాలనీ జాతీయ సమైక్యతా సాధనకు కృషి చేయాలనీ శ్రీ దిలీప్ సుత్రామ్ ఎన్ సి సి సభ్యులను ఉద్బోధించారు

ఎన్ సి సి డైరెక్టర్ ఎయిర్ కమోడోర్ కె ఎల్ సూరి తొలుత సదస్యులకు స్వాగతమిచ్చారు

పాతబస్తీలో విద్యాభివృద్ధి సంఘం ఏర్పాటు

హైదరాబాద్ ఆగస్టు 26

విద్యాభివృద్ధికి కృషిచేయడానికి విద్యార్థుల తలిదండ్రులు దీనదర్శి సభ్యులుగా గల ఒక సంస్థ పాతబస్తీలో ఏర్పడినది. దీనికి "హైదరాబాద్ విద్యాభివృద్ధి సంఘం" అను పేరుతో వ్యవహరిస్తారు

వారి బస్తీలో శ్రీ కె ఎమ్ ఖాన్ అధ్యక్షతన ఇటీవల జరిగిన సమావేశంలో ఈ సంఘాన్ని ఏర్పాటు చేశారు

ఈ సంఘానికి కార్యవర్గ సభ్యులుగా ఈ కింది వారు ఎన్నికయ్యారు

అధ్యక్షుడు శ్రీ కె. ఎమ్ ఖాన్, ఉపాధ్యక్షులు శ్రీయుతులు పి వి రామకృష్ణారావు, నంధీర్ అలీ రుక్నుద్దీన్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి, శ్రీ అస్గర్ మహ్మద్ ఖాన్ సంయుక్త కార్యదర్శి, శ్రీ యూసుఫ్ ఖాన్ కార్యదర్శులు శ్రీయుతులు వి యుద్దీన్ అహ్మద్ తహానిత్ అలీ జాఫరీ, సభ్యులు గాంధీ హుస్సేన్, కోశాధికారి శ్రీ సలావుద్దీన్

వీరితోపాటు మరో 11 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

చిన్న రేవుల అభివృద్ధి ముఖ్యంగా రాష్ట్రాలబాధ్యత

ఐదవ ప్రణాళికక్రింద కొత్త పథకాలు చేపట్టడం సాధ్యంకాదని లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 26 (పి టి ఐ)

నౌకల కొరత కారణంగా ఐదవ ప్రణాళిక కాలంలో చిన్న రేవుల అభివృద్ధికి కొత్త పథకాలు చేపట్టే అవకాశం లేదనీ, అయితే తాత్కాలిక సదుపాయాలు కలిగి పాంతీయంగా నిర్మాణం పూర్తి కావడానికి పథకాలు కేంద్రం మంజూరు చేస్తూనే వుందనీ ప్రభుత్వం లోక్‌సభలో హామీ ఇచ్చింది

శ్రీ చి. సుబ్రమణ్యం సి పి ఐ మరికొందరు సభ్యుల ప్రశ్నలకు ఉపమంత్రి శ్రీ సత్యజిత్ కుమార్ ముఖర్జీ సమాధానమిస్తూ చిన్న రేవుల అభివృద్ధి కార్యక్రమం ప్రాథమికంగా రాష్ట్రాల బాధ్యతలో వుందని అన్నారు

చిన్న రేవుల అభివృద్ధికి తాత్కాలిక ప్రణాళిక కాలంలో నిర్మించి నిర్మాణం పూర్తి కాని పథకాలకోసం ఐదవ ప్రణాళికలో 28 కోట్ల రూపాయలు పత్యేకించారు సమీప దేశాలలో ఓడ రేవుల పథకాన్ని కేంద్ర ప్రభుత్వ అధ్వర్యంలో అమలు జరుపుతున్నారు ఐదవ ప్రణాళికలో ప్రత్యేకించిన 28 కోట్ల రూపాయలలో సవరించిన సంవత్సరం అక్టోబర్ నాటికి 11 లక్షల రూపాయలు కేటాయించారు పథకాన్ని అమలు పరచడంలో కాదు చిన్న పగటి, రాష్ట్ర ప్రభుత్వం చేసిన వ్యయం అదనంగా నిధులను పెరుగుదల లేకపోవడం శ్రీ ముఖర్జీ వివరించారు

సముద్ర ఉత్పత్తుల ఎగుమతిలో చిన్న రేవుల పాత్ర ఇప్పుడు పెద్దరేవులలో రద్దీ తగ్గించే సమస్యలు చిన్న రేవుల అభివృద్ధి బాధ్యతను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాలకు వదలివేయడమన్న నిర్ణయాన్ని ప్రభుత్వ పునఃపరిశీలించాలని శ్రీ పి శివశంకర్ సుబ్బయ్య (కాల) సూచించారు ఇది మంచిసూచనేనని, అయితే నిధుల కొరత వల్ల కొత్త పథకాలను చేపట్టడం సాధ్యం కాదని శ్రీ ముఖర్జీ జవాబు చెప్పారు

మరో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బి సంజీవరావు కాకినాడ రేవు పాముఖ్యతను వివరిస్తూ 25 కోట్ల రూపాయల విలువ చేసే సరుకులను కాకినాడ రేవునుండి ఎగుమతి చేస్తున్నారని చెప్పారు కాకినాడ రేవు కర్నాటక రాష్ట్రంలోని కార్వార్ రేవు అభివృద్ధికి సహాయాన్ని కేంద్రం కొనసాగిస్తుందా అని సభ్యుడు ప్రశ్నించారు.

చిన్న రేవుల అభివృద్ధికి కేంద్ర సహాయం విధానాన్ని శ్రీ ముఖర్జీ వివరిస్తూ ఒక గత సంవత్సరం అభివృద్ధి పరచిన మీదట ఇంకా అభివృద్ధి పరచే కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలని అన్నారు

ప్రాథమిక పాఠశాల అభివృద్ధి సంఘం

సికింద్రాబాద్ ఆగస్టు 26

బోయిగూడ, కార్వాన్‌బజార్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికై పాఠశాల సభ్యులు శ్రీయుత పి మల్లయ్య అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేశారు

ఈ కమిటీకి శ్రీ కె ఎస్ దేవరాజ్ ఉపాధ్యక్షులు శ్రీయుత ఎం శ్రీనివాస్ కార్యదర్శి శ్రీ దొంగలరామయ్య సంయుక్త కార్యదర్శి శ్రీయుతులు ఎం ఎస్ వీరభద్రస్వామి జి ఎస్ పాండ్యా జి ఎస్ గుప్త ఎం పాలాలాల్ సభ్యులుగా పి రామయ్య కె జి హనుమంతరావు పి రామయ్య సభ్యులు శ్రీ జలాల్ అలీ సూర్యనారాయణ

పాతర్ల పాడులో పాఠశాల భవన ప్రారంభోత్సవం

సూర్యాపేట ఆగస్టు 26

పాతర్ల పాడులో నిర్మించిన ఇందు గడుల పాఠశాల భవనాలకు సూర్యాపేట సమితి అధ్యక్షుడు శ్రీ ఎమ్ సీతారామారావు ఇటీవల పాల్గొన్నారు

ఇందులో మూడు గదుల భవనాన్ని నిర్మించారు ఇందులో గ్రామస్థుల శ్రమదానం మెలుగు, విలువ రూ పేదా ఇచ్చారు

కె బి రామలింగం, శ్రీ కేదంకృష్ణ బి పి ఆర్ కె శ్రీ ఎమ్ రామారావు పాల్గొన్నారు సర్పంచులు సమక్షంలో

భూగర్భ జల పరిశోధకులు

వాతావరణ జల ప్రదేశములను తవ్వి పెట్టి బాధలోరు వ్యవసాయమునకు తగిన నీటి జలాశయము లేక్కగలరు కొత్త కాలువలు, గొట్టపు బావులు త్రవ్వుటకు సూచనలు కలవు సంప్రతించండి

ఎన్. పి ప్రేమచంద్రరావు
బి. ఎస్ సి,
వాటర్ డౌజింగ్ సర్వీస్, కేరాస్
తిర్మల్ హిల్టింగ్ పెస్ట్, కె. కె-476.
పి మాయాదేవి నగర్, హైదరాబాద్-29,
ఫోన్: 61832

ఆర్ 6474

లక్ష్మి సూపర్ బజార్

(హైదరాబాద్ కో-ఆపరేటివ్ సెంట్రల్ స్టోరింగ్ సొసైటీ లిమిటెడ్ యూనిట్)

లిబర్టీ టాకీస్ ఎదురు, బషీర్ బాగ్, హైదరాబాదు

నేడే, 27-8-1974 వ తేదీ మంగళవారం సాయంత్రం 4-00 గంటలకు ప్రారంభం!

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయులు
శ్రీ జె. వెంగళరావుగారు
ప్రారంభోత్సవం చేస్తారు.

ఆంధ్రప్రదేశ్ సహకారశాఖా మంత్రి గౌరవనీయులు
శ్రీ బత్తిన సుబ్బారావుగారు
అధ్యక్షత వహిస్తారు.

(A.A.)

యాకుత్‌పురాలో హరిజన స్త్రీలకు కుట్టుపనిలో శిక్షణ

హైదరాబాద్ ఆగస్టు 26

రాష్ట్రంలోని హరిజన స్త్రీల ఆర్థికాభివృద్ధికోసమై రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాలలో వారికి కుట్టుపనిలో శిక్షణ ఇస్తుంది

ఈ కార్యక్రమంలో భాగంగా యాకుత్‌పురాలో 15 మంది మహిళలకు కుట్టుపనిలో శిక్షణ ఇస్తారు సంవత్సరంపాటు సాగే ఈ శిక్షణ కాలంలో ఒక్కొక్కరికి వెయ్యి 20 రూపాయల వంతున ఉపకారవేతనం ఇస్తారు దారాలు ఇతర సామగ్రిని ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసుంది శిక్షణ పూర్తయిన తర్వాత వారికి సర్టిఫికేట్లు, కుట్టుమిషను బహూకరిస్తారు

వచ్చేఏడాది నగరంలో అఖిలభారత విద్యా సమాఖ్య స్వర్ణోత్సవాలు

హైదరాబాద్, ఆగస్టు 26 (పి టి ఐ)

మనదేశంలో ఉపాధ్యాయులకు చెందిన అతి ప్రాచీనసంఘం అయిన అఖిలభారత విద్యాసమాఖ్య స్వర్ణోత్సవాలు వచ్చేసంవత్సరం హైదరాబాద్‌లో జరుగుతాయి

కెనడా ఉపాధ్యాయ సమాఖ్య ఉపకార్యదర్శి శ్రీ రస్సెల్ డి. మోవర్ గౌరవార్థం తమ గౌరవార్థం నిన్న తక్కడ ఏర్పాటయిన ఒక సభలో మాట్లాడుతూ విద్యాసమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ జి బొనాసియా ఈ వివరాలు చెప్పారు

మన విద్యావిధానంలోని వివిధ అంశాల ఉత్పన్నాలలో వర్షం జరుగుతుంది వివిధ దేశాలకు చెందిన సౌహార్దత పతి మనం ఉత్సవాలకు ఆహ్వానిస్తాం

రాష్ట్రోపాధ్యాయ సంఘాధ్యక్షుడు శ్రీ కె వెంకటసుబ్బారావు మాట్లాడుతూ, దేశంలోని ఉపాధ్యాయులందరి ప్రయోజనాలు పరిరక్షణకై జాతీయ స్థాయిలో శక్తివంతమైన ఒకేఒక ఉపాధ్యాయసంఘం ఉండాలని సూచించారు.

ఆకాశవాణి

బుధవారం
28-8-1974

హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ 6-00 సుప్రభాతం 6-02 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-10 బి 30 రంజని 6-40 సూ క్రమకాచార 6-45 పాలు పనులు 6-55 అంతర సమ్మేళనం 7-15 ఈ పాట నేర్చుకుందాం 7-30 సంగీత సుధ 7-40 పాంతీయవార్తలు 7-46 లలితసంగీతం 8-20 ఎన్. సి సత్యనారాయణ 9-00 సంస్కృతములో వార్తలు 9-05 వారా లేఖలు 9-10 బాలావరణసూచన, ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ 12-05 ఎన్. సి సత్యనారాయణ 12-20 హిందీ పాఠము 12-40 కార్మికుల కార్యక్రమము 1-00 చి అసీమ 1-25 పాడి పంట 1-30 మహిళాసమాజం: స్త్రీల కార్యక్రమము 1-50 బాలావరణ సూచన, 2-10 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా 6-30 సరస్వతుల సీతారామరావు 6-05 పాంతీయ వార్తలు 6-15 ఉదూలో వార్తలు 6-25 హిందీ పాఠకులు 6-30 బాలచిహార్ 6-55 మాటామంతి 7-11 అలూ వార్తలు 7-15 పేద్దసమాచారం 7-45 బాలాబాహిర 8-00 ఎన్ సి సత్యనారాయణ 8-30 మీరుకోరిన పాటలు 9-15 జానపద గేయాలు 9-30 సరస్వతి: సీతా 10-30 ప్రసారసమాప్తి

హైదరాబాద్-బి

ప్రసారము 1

ఉ 5-30 సుప్రభాతం మంగళధ్వని 5-45 ఉత్సవాలు తెలుగు పాట 7-05 హిందుస్థానీ సంగీతం 7-20 కరుణ 40 గీతి 7-30 పల్లెగానే 7-50 బాలాంధ్రులకు 8-10 కర్ణాటక సంగీతం 8-25 ఏ ఆసీమ 9-00 పల్లెగానే 9-20 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ 1-45 వాద్యసంగీత 2-00 ఇట్టి ఎంకర్ 2-20 పల్లెగానే 2-30 లాం పదనీ 3-02 ప్రసారసమాప్తి

ప్రసారము 3

సా యువవాణి 5-30 హిందూస్థానీ సంగీతం 5-45 పల్లెగానే 6-10 ఇదంతా కార్యక్రమము ఉదూ 6-40 వర్గ 7-05 పాశ్చాత్య సంగీతం 7-20 ఏ ఆసీమ 7-50 ఇతరరాష్ట్రాల సర్వజన అనుభవాలు 8-05 సన్నద్ధ కార్యక్రమము 8-20 పార్లమెంటులో నేడు 9-00 ఇట్టి ఎంకర్ 9-30 నరంగే ఉర్దూలో కార్యక్రమ 10-30 ప్రసార సమాప్తి

హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ 6-00 సుప్రభాతం 6-02 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-10 బి 30 రంజని 6-40 సూ క్రమకాచార 6-45 పాలు పనులు 6-55 అంతర సమ్మేళనం 7-15 ఈ పాట నేర్చుకుందాం 7-30 సంగీత సుధ 7-40 పాంతీయవార్తలు 7-46 లలితసంగీతం 8-20 ఎన్. సి సత్యనారాయణ 9-00 సంస్కృతములో వార్తలు 9-05 వారా లేఖలు 9-10 బాలావరణసూచన, ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ 12-05 ఎన్. సి సత్యనారాయణ 12-20 హిందీ పాఠము 12-40 కార్మికుల కార్యక్రమము 1-00 చి అసీమ 1-25 పాడి పంట 1-30 మహిళాసమాజం: స్త్రీల కార్యక్రమము 1-50 బాలావరణ సూచన, 2-10 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా 6-30 సరస్వతుల సీతారామరావు 6-05 పాంతీయ వార్తలు 6-15 ఉదూలో వార్తలు 6-25 హిందీ పాఠకులు 6-30 బాలచిహార్ 6-55 మాటామంతి 7-11 అలూ వార్తలు 7-15 పేద్దసమాచారం 7-45 బాలాబాహిర 8-00 ఎన్ సి సత్యనారాయణ 8-30 మీరుకోరిన పాటలు 9-15 జానపద గేయాలు 9-30 సరస్వతి: సీతా 10-30 ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

ప్రసారము 1

ఉ 5-30 సుప్రభాతం మంగళధ్వని 5-45 ఉత్సవాలు తెలుగు పాట 7-05 హిందుస్థానీ సంగీతం 7-20 కరుణ 40 గీతి 7-30 పల్లెగానే 7-50 బాలాంధ్రులకు 8-10 కర్ణాటక సంగీతం 8-25 ఏ ఆసీమ 9-00 పల్లెగానే 9-20 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ 1-45 వాద్యసంగీత 2-00 ఇట్టి ఎంకర్ 2-20 పల్లెగానే 2-30 లాం పదనీ 3-02 ప్రసారసమాప్తి

ప్రసారము 3

సా యువవాణి 5-30 హిందూస్థానీ సంగీతం 5-45 పల్లెగానే 6-10 ఇదంతా కార్యక్రమము ఉదూ 6-40 వర్గ 7-05 పాశ్చాత్య సంగీతం 7-20 ఏ ఆసీమ 7-50 ఇతరరాష్ట్రాల సర్వజన అనుభవాలు 8-05 సన్నద్ధ కార్యక్రమము 8-20 పార్లమెంటులో నేడు 9-00 ఇట్టి ఎంకర్ 9-30 నరంగే ఉర్దూలో కార్యక్రమ 10-30 ప్రసార సమాప్తి

Printed by K. R. Ratnaprasad at the Proprietors of The Deccan Chronicle Press 36, Sarojini Devi Road Secunderabad. Managing Editor and Publisher: K. R. Nandi Gopal. L.M.E.E. Editor: Gora Sastri

ప్రభుత్వకార్యాలయాల్లో కాగితం వాడకంపై ఆంక్షలు అమలు

న్యూఢిల్లీ, ఆగస్టు 26

కాగితానికి తీవ్రమైన కొరత ఏర్పడిన దృష్ట్యా ప్రభుత్వకార్యాలయాలలోకాగితం, ఇతర వాతసామగ్రి వాడకంమీద కేంద్ర పరిశ్రమ, గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ ఆంక్షలు విధించింది

గతమూడేళ్ళలోరూపీకేటింగ్ కాగితం, ముద్రణకు ఉపయోగించే తెల్ల కాగితం సగటు వాడకం పరిమాణం ఎంతో లెక్కవేసి అంతకు నెలకో శాతం తగ్గించి వాడాలనీ, కాగితాన్నీ, ఇతర వాత సామగ్రినీ స్థానికంగా కొనుగోలు చేయడం కనీస స్థాయికి తగ్గించాలనీ వివిధ శాఖలను కోరడం జరిగింది.

జెమిని టీ



జెమిని టీ



CMVS-133.205 & 74

* పిపారము చేయబడిన అధికమ చిల్లర ధర (స్థానిక పన్నులు అదనం)